ప్రజాశక్తి

శుక్రవారం 5 సెప్టెంబర్ 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

ఎవరికీ పట్టని పేదల గోడు

తురకపాలెం గ్రామస్తులతో మాట్లాడుతున్న అధికారులు

- అసాధారణ మరణాలపై తొలగని అయోమయం
- రక్త పరీక్షల నివేదిక కోసం ఎదురుచూపులు
- బాధితులకు సిఎం సహాయ నిధి నుంచి సాయం : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలో గత రెండు నెలలుగా సంభవిస్తున్న అసాధారణ మరణాలపై అధికారుల అధ్యయనం కొనసాగుతోంది. రెండు నెలలుగా దాదాపు 30 మంది మృతి చెందినా వైద్యారోగ్య శాఖ అధికారులు మిన్నకుండిపోయారు. గుంటూరుకు కూతవేటు దూరంలో ఉన్న ఈ గ్రామంలో పరిస్థితులపై జిల్లా అధికారులు రెండు నెలలుగా పట్టించుకోలేదు. జిల్లాల పునర్విభజన తరువాత కూడా చిన్న జిల్లాలకు పెద్ద అధికారులున్నా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించేవారు కరువయ్యారు. మొక్కుబడి సమీక్షలు, విఐపి పర్యటనలతో సరిపెడుతున్నారు. గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా ఉన్నా గుంటూరులోనే ఉంటున్న జిల్లా పరిషత్ సిఈవో, జిల్లా పంచాయతీ అధికారి, ఎంపిడివో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎవ్వరూ ఒక్కరుకూడా రెండునెలల కాలంలో ఏర్పడిన ఆందోళనకరమైన పరిస్థితులపై దృష్టిపెట్టలేదు. ప్రజల మరణాలంటే వైద్య ఆరోగ్య శాఖ అని, పారిశుధ్యం అధ్వానంగా ఉందంటే అని పంచాయతీ వారి పని అని ఎవరికి వారు మనది కాదంటే మనది కాదని గ్రామాల వైపు దృష్టి సారించడం లేదు. కలెక్టరేట్‌కు మూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామంలో నెలకొన్న కనీస సమాచారం జిల్లా అధికారులు పట్టించుకోలేదంటే పాలనా వ్యవస్థ ఎంత నిర్లక్ష్యంతో కొనసాగుతోందో తేటతెల్లం అవుతోంది.

గత నెల చివరి వారంలో తురపాలెంలో అసాధారణ మరణాల అంశంపై పూర్తిస్థాయిలో వెలుగులోకి రావడంతో రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిన తరువాతనే జిల్లా అధికార యంత్రాంగంలో కదలిక వచ్చింది. రెండు నెలలుగాపెద్ద సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నా అధికార యంత్రాంగం ఆగస్టు 28న

▶ 2లో

158 మందికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లాలో 54 మంది ఉపాధ్యాయులు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. వీరికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవంలో అవార్డులు ప్రదానం చేయనున్నారు. ఎంపికైన వారిలో ప్రధానోపాధ్యాయులు 9 మంది, స్కూల్ అసిస్టెంట్ కేటగిరీలో 20 మంది, సెకండరీ గ్రేడ్ టీచర్లు 25 మంది ఉన్నారు. స్థానిక కలెక్టరేట్ వద్ద రెవెన్యూ కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటల నుండి ఉపాధ్యాయ దినోత్సవాలు నిర్వహిస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక తెలిపారు. ఉపాధ్యాయులు గంట ముందుగానే వేదిక వద్దకు చేరుకోవాలని కోరారు. పలువురు ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు ఈ వేడుకల్లో పాల్గొని ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేయనున్నారు. పల్నాడు జిల్లాలో 104 మందిని ఎంపిక చేశారు. వీరిలో సెకండ్ గ్రేడ్ హెచ్‌ఎంలు 11 మంది, స్కూల్ అసిస్టెంట్ కేటగిరిలో 40 మంది, ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలు 11 మంది, ఎస్‌జిటిలు 52 మంది ఉన్నారు. వీరికి నరసరావుపేట పట్టణలోని ప్రకాష్ నగర్‌లోని భువనచంద్ర టౌన్ హాలులో ఉదయం 10 గంటలకు నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవాల్లో అవార్డులను ప్రధానం చేయనున్నారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రితోపాటు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు.

గుంతకల్లు ఎమ్మెల్యే జయరామ్‌ను సస్పెండ్ చేయాలి

పేజీ - 8

అంగన్‌వాడీల వేతనాలు పెంచకపోతే సమ్మె చేస్తాం

పేజీ - 5

మైనింగ్ వ్యర్థపు నీరు కలిసిన నీటిని పరిశీలిస్తున్న బాబూరావు, ఇతర నాయకులు

తురకపాలెంలో మరణాలను అరికట్టాలి

- ముందే స్పందించి ఉంటే ఇంత నష్టం జరిగేది కాదు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు
- గ్రామంలో పర్యటించిన సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలో అంతుచిక్కని వరస మరణాలను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా నిర్ధిష్ట కారణాలను త్వరితగతిన గుర్తించాలని, బాధితులకు అండగా నిలవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు కోరారు. బాబురావుతోపాటు, జిల్లా కార్యదర్శి వై.నేతాజి, నగర కార్యదర్శి కె.నళినీకాంత్, ఇతర నాయకులు గురువారం తురకపాలెంలో పర్యటించి, బాధితులు, ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజలు తాగునీరు, పారిశుధ్యం గురించి అనేక సమస్యలను నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. మైనింగ్ వ్యర్థపు నీరు కలిసిన నీటిని సరఫరా చేశారని, ఫలితంగా చాలా మందికి చర్మవ్యాధులు వచ్చాయని తెలిపారు. నెలక్రితం వరకూ అదే నీటిని సరఫరా చేశారని చెప్పారు. మురుగు కాల్వల్లో పూడిక తీయకపోవటం వల్ల తామే తీసుకుంటున్నామని, అందుకు అవసరమైన పారలను ప్రతి ఒక్కరూ కొనుక్కున్నామని వాటిని నాయకులకు చూపించారు. ఈ సందర్భంగా గ్రామాన్ని సందర్శించిన జెడ్పీ సిఇఒ జ్యోతిబసు, గుంటూరు ఆర్‌డిఒ శ్రీనివాసరావు, ఇతర అధికారులతో బాబురావు మాట్లాడారు. బాధితులకు ప్రభుత్వం నుండి తగిన పరిహారం ఇవ్వాలని కోరారు. సమస్య పరిష్కారమయ్యే వరకూ గ్రామంలో వైద్య శిబిరాలు కొనసాగించాలన్నారు. మరణాలకు కారణాలపై ఉన్న అపోహలు తొలగించటానికి అవగాహన కల్పించాలని కోరారు.

అనంతరం బాబూరావు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం మొదట్లోనే గుర్తిస్తే ఇన్ని మరణాలు సంభవించేవి కావన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో, గుంటూరుకు కూతవేటు దూరంలోని తురకపాలెం గ్రామం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే రెండుసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రెండు నెలల్లో 30కిపైగా మరణాలు సంభవిస్తున్నా ఇక్కడి అధికార యంత్రాంగం పట్టించుకోలేదన్నారు. రెండుమూడ్రోజుల క్రితం వరకూ పారిశుధ్యం అధ్వానంగా ఉందని, తురకపాలెం ప్రజలకు తాగునీటి సరఫరా చేయటంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. 500 అడుగుల లోతులో బోర్లు వేసి, ప్రైవేటు వ్యక్తులు ట్యాంకర్ల ద్వారా గుంటూరుకు నీటిని తరలిస్తూ వ్యాపారం చేస్తున్నారని, గ్రామ ప్రజలకు మాత్రం నీరు లేదని ఆవేదన వెలిబుచ్చారు. ప్రజలు బోర్లు వేసుకుందామంటే

▶ 2లో

అమెరికా టారిఫ్ పెంపుపై రేపు వామపక్షాల నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

అమెరికా టారిఫ్‌ల పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాలు శనివారం నిర్వహించే నిరసనల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్.బాబురావు పిలుపునిచ్చారు. బ్రాడీపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా సి.హెచ్.బాబురావు మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు భారతీయ సరుకుల దిగుమతులపై సుంకాన్ని 50 శాతం పెంచుతున్నట్లు ప్రకటించారని, ఇవే కాకుండా ఆయిల్ మా వద్ద కాకుండా రష్యా వద్ద కొంటే మరింతగా టారిఫ్‌లు పెంచుతామని బెదిరిపులకు దిగుతున్నారన్నారు. టారిఫ్‌ల పెంపుదలతో మన ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం పడుతుందని, ఆక్వా, టెక్స్‌టైల్, గార్మెంట్ వంటి ఉత్పత్తుల ధరలు ఘోరంగా పడిపోయాయన్నారు. ఏటా సుమారు 2 వేల కోట్ల డాలర్ల విలువైన ఆక్వా ఉత్పత్తులు మన రాష్ట్రం నుండి ఎగుమతులు అవుతున్నాయని, వీటి ధరలు పడిపోవడంతో సుముద్రతీర ప్రాంతంలోని రొయ్యలు, చేపల రైతులు తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్నారని తెలిపారు. గుంటూరు జిల్లాలో స్పిన్నింగ్ మిల్లులపై ప్రభావం పడుతుందని, వీటిల్లో ఎక్కువగా మహిళా శ్రామికులు పనిచేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా వీసాలపై నిబంధనలు కఠితరం చేయడం, కాలపరిమితిని తగ్గించడం, జరిమానాలు విధించడం వల్ల ఎన్నో ఆశలతో ఉన్నత విద్యను అభ్యసించిన విద్యార్థుల కలలు పేకమేడల్లా కూలిపోతున్నాయని చెప్పారు. మరోవైపు అమెరికా నుండి వ్యసాయ ఉత్పత్తుల్ని పన్నులు లేకుండా దిగుమతి చేసుకోవాలని షరతులు

▶ 2లో

యూరియా అక్రమ తరలింపు - ఇద్దరికి రిమాండ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

యూరియా అక్రమాలపై జిల్లా అధికార యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తోందని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. యూరియాను తెలంగాణకు నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న ఇద్దర్ని పొందుగల చెక్‌పోస్టు వద్ద నిబంధనలకు పట్టుకున్నామని, వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశ పెట్టగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు. ఈనెల 2న పొందుగల చెక్ పోస్టు వద్ద మండల స్థాయి బృందం ఆకస్మిక తనిఖీల్లో 630 కేజీల యూరియాను తెలంగాణకు అక్రమంగా తరలిస్తూ నల్గొండ జిల్లా వాసులు పులి పిచ్చయ్య, బూక్య రవి పట్టుబడ్డారన్నారు. ఎరువుల రవాణాకు వినియోగించిన వాహనాన్ని సీజ్ చేసినట్లు చెప్పారు. ఎరువులకు సంబంధించిన అంశంలో అక్రమాలకు పాల్పడితే వివిధ చట్టాల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వ్యక్తిగత వాహనాలను ఇతరులు ఎరువుల రవాణాకు వినియోగించకుండా జాగ్రత్త పడాలని ప్రజలకు సూచించారు.

రైలు నుంచి జారిపడి యువకుడు వ్యక్తి మృతి

ప్రజాశక్తి - తెనాలి

రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మతి చెందిన ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై జి వెంకటాద్రి వెల్లడించిన వివరాల ప్రకారం కొలనుకొండ రైల్వే స్టేషన్ సమీపంలో పట్టాల వెంబడి మతదేహం ఉందన్న సమాచారంతో జీఆర్పీ, ఆర్‌పీఎఫ్ పోలీసులు గురువారం ఘటనాస్థలాన్ని పరిశీలించారు. మతుడి వయసు సుమారు 30 సంవత్సరాలు ఉంటుందని, రైల్లో నుండి జారిపడి మఋుతి చెందినట్లు భావిస్తున్నామని తెలిపారు. మతదేహాన్ని తెనాలి జిల్లా వైద్యశాల మార్చురీకి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు 7207076614 నంబరులో సంప్రదించాలని కోరారు.

తురకపాలెంలో మరణాలను అరికట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

భూగర్భ జలాలు అడుగంటాయన్నారు. ఏడాది క్రితమే గ్రామ ప్రజలు తాగునీటి సమస్య, మైనింగ్ వేస్ట్ కలిపిన నీటి సరఫరాపై కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు.

అనంతరం మైనింగ్ నీటిని నిల్వ చేసిన భారీ చెరువుల్ని సిపిఎం నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు. భవిష్యత్‌లో మరణాలు సంభవించకుండా తగిన చర్యలు తీసుకోవాలని, మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం, హాస్పిటల్ ఖర్చులు కలిపి ఇవ్వాలని, ప్రైవేటు నీటి వ్యాపారం నిలిపివేసి, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యలపై ప్రజలకు సిపిఎం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పర్యటనలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.భావన్నారాయణ, నాయకులు బి.ముత్యాలరావు, మస్తాన్‌వలి, దీవెనరావు, ఖాసింవలి, ఖాసిం షహీద్, బాష, సాంబశివరావు ఉన్నారు.

రైతు నాయకుడిని దూషించిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి : రైతుసంఘం

ప్రజాశక్తి-గుంటూరు : అనంతపురం జిల్లా గుత్తి మండలం బేతపల్లి గ్రామంలో సోలార్ పరిశ్రమకు సేకరించిన భూములు వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరుతూ పర్యటిస్తున్న రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డికి గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మలూరు జయరాం ఫోన్ చేసి అసభ్య పదజాలంతో నీచంగా మాట్లాడటం హేయమని, ఎమ్మెల్యేపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. నిరంతరం రైతుల సమస్యలు తెలుసుకుంటూ ఆ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నారన్నారు. రైతు సంక్షేమం కోసం పనిచేసే నాయకుడిపై ఎమ్మెల్యే వ్యాఖ్యలు తగవన్నారు. రైతులు అందర్నీ ఎమ్మెల్యే దూషించినట్లే అని అన్నారు. ఇప్పటికే సదరు ఎమ్మెల్యేపై సోలార్ కాంట్రాక్ట్‌లో అవినీతి ఆరోపణలు ఉన్నాయని, అవి ఎక్కడ బయట పడుతుందో అని ఈ విధంగా రైతు నాయకుడిపై బెదిరింపులకు దిగారని విమర్శించారు. టిడిపి క్రమశిక్షణ గల పార్టీ అని చెబుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇలాంటి వారిపై చర్యలు తీసుకోకుంటే తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు పలువురు ఎంపిక

ప్రజాశక్తి - తెనాలి

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాను విద్యాశాఖ అధికారులు గురువారం విడుదల చేశారు. తెనాలి ప్రాంతానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వారిలో కొలకలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.నాగేశ్వరరావు, కొలకలూరు ఎంపిపి స్కూల్ (జిఎంపి) ఎస్‌జిటిగా పనిచేస్తున్న ఎ.హరి వరప్రసాద్, తెనాలి ఎవిఆర్ స్కూల్ పిఎస్ హెచ్‌ఎం బి.జగన్నాథ నాయక్, చెంచుపేట ఎంఇఎస్‌లో ఎస్‌జిటిగా పనిచేస్తున్న పుషాడపు స్వాతి, ఐతానగర్ ఎన్ఎస్ఎస్ఎం హైస్కూల్ బయోలాజికల్ సైన్సెస్ స్కూల్ అసిస్టెంట్ ఎ.నాగమణి ఉన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు

పి.విజయలక్ష్మి

శివశంకర్‌రెడ్డి

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా మండలం నుండి నలుగురు ఎంపికయ్యారు. ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలిగా శేకూరు జెడ్‌పి పాఠశాల హెచ్‌ఎం పి.విజయలక్ష్మి, కొత్తరెడ్డిపాలెం కెసి హైస్కూల్ గణిత ఉపాధ్యాయులు చల్లా శివశంకర్‌రెడ్డి, వేజెండ్ల ఎంపిపి ఎస్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పి.శ్రీనివాసమూర్తి, వేజెండ్ల బిఎస్ఎఫ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని ఎంవిఎస్ లక్ష్మికుమారి ఎంపికయ్యారు. మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా జి.మాణిక్యరావు (వీరనాయకునిపాలెం), కె.ఏసుబాబు (సుద్దపల్లి), బి.సంధ్యారాణి (శలపాడు), జె.రవీంద్రబాబు (కొత్తరెడ్డిపాలెం) ఎస్.కె అర్షతున్న (చేబ్రోలు), జెకీరున్నిసా (ఉప్పరపాలెం), కె.శంకర్ (నారాకోడూరు), వి.సీతారామమ్మ (గొడవర్రు), ఎం.లీల శ్రీనివాసమూర్తి (గౌడ పాలెం), సి.నర్సిరెడ్డి (కొత్త రెడ్డిపాలెం) ఎంపికైన వారిలో ఉన్నారు. వీరంతా శుక్రవారం నిర్వహించే కార్యక్రమంలో అవార్డులను అందుకుంటారని ఎంఇఒ-2 ఆర్.సుబ్బారావు తెలిపారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

తోట రామలీల

ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు మండలాల నుండి పలువురు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. ప్రత్తిపాడు మండలం పెదగొట్టిపాడు జెడ్‌పి పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు అవనిగడ్డ వెంకటరెడ్డి, బోయపాలెం డైట్ కళాశాల ఫిజికల్ సైన్స్ లెక్చరర్ కొత్తపల్లి నాగజ్యోతి, వట్టిచెరుకూరు మండలం కోర్నెపాడు జెడ్‌పి పాఠశాల ప్లస్ ఉపాధ్యాయురాలు తోట రామలీల (స్కూల్ అసిస్టెంట్), లేమల్లెపాడు ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు పి.శ్రీధర్ (ఎస్‌జిటి), పుల్లడిగుంట మెడల్ స్కూల్‌కు చెందిన బి.సుజాత (ఎస్‌జిటి) ఎంపికైన వారిలో ఉన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలం నుండి ముగ్గురు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైనట్టు ఎంఇఒ-2 ఎల్.లక్ష్మీనారాయణ తెలిపారు. ఈమని పివిఎస్ పాఠశాలకు చెందిన షేక్ కరీముల్లా, దుగ్గిరాల విబిఎం పాఠశాలకు చెందిన కోటేశ్వరమ్మ, మోరంపూడి పాఠశాలకు చెందిన మోహన్‌కృష్ణ శుక్రవారం అవార్డులు అందుకోనున్నారని చెప్పారు. ఎంపికైన వారికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

వివిఐటి విశ్వవిద్యాలయంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాశక్తి - పెదకాకాని

నంబూరులోని వివా, వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలాజికల్ యూనివర్శిటీలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుకొండ సైనిక్ స్కూల్ విశ్రాంత ఉపాధ్యాయులు సి.అప్పలస్వామి, ఐఐటి ముంబాయి విశ్రాంత అధ్యాపకులు ప్రొఫెసర్ వి.గోవర్ధనరావు, వివిఐటి చాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కొడాలి రాంబాబు హాజరయ్యారు. అధ్యాప కులకు విద్యార్థులు పుష్పగుచ్ఛాలను అందించి కృతజ్ఞతలు తెలిపి ఆశీర్వాదం తీసుకున్నారు. వారికి క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహించగా ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఎరువుల్లేవని అపోహలు ప్రచారం చేస్తే చర్యలు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన పనిలేదని, కావాల్సినంత యూరియా మండలంలో ఉందని వ్యవసాయాధికారి బి.కిషోర్ అన్నారు. గుంటూరు రూరల్ మండలం వెంగళయాపాలెం, చల్లవారిపాలెం గ్రామాల్లో 'యూరియా మీ చెంతకు' కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి కిషోర్ మాట్లాడుతూ రైతు సేవ కేంద్రంలో యూరియా, కాంప్లెక్స్, డిఎపి ఎరువులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కొరత ఉందంటూ అపోహలు సృష్టించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లుగా టిడిపి, జనసేన నాయకులు

ప్రజాశక్తి - తెనాలి

కూటమి ప్రభుత్వంలో వివిధ కార్పొరేషన్లకు డైరెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. తెనాలి నియోజకవర్గంలో టిడిపి, జనసేన నాయకులకు పలు కార్పోరేషన్లలో డైరెక్టర్లుగా అవకాశం లభించింది. వారిలో అంగలకుదురు మాజీ సర్పంచ్ నలుకుర్తి విజయ రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. జనసేన మండల అధ్యక్షులు దివ్వెల మధుబాబు ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా, మాజీ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ స్టేట్ మైనారిటీస్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్‌గా మాగంటి వెంకట సుబ్రహ్మణ్య రత్నాకరశాస్త్రి నియమితులయ్యారు. తెనాలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా జనసేన పార్టీ నాయకులు తోట దుర్గాప్రసాద్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

అమెరికా టారిఫ్ పెంపుపై రేపు వామపక్షాల నిరసన

(మొదటి పేజీ తరువాయి)

పెడుతుందన్నారు. దీనివల్ల మన పత్తి రైతాంగం పూర్తిగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చాక భారత ప్రయోజనాల్ని, దేశసార్వభౌమత్వాన్ని అమెరికాకి తాకట్టు పెట్టే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో జరిగే నిరసనల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇళ్ల పట్టాలు ఇస్తామని వాగ్దానం చేసిందని, ఎన్నో ఏళ్ల నుండి ప్రభుత్వ భూముల్లో ఇళ్లేసుకుని నివాసం ఉంటున్న వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. టిడ్కో గృహాలకు డిపాజిట్లు చెల్లించినా ఇంత వరకు ఇళ్లు స్వాధీనం చేయని వారికి వెంటనే ఇవ్వాలని, రాజీవ్‌గృహకల్ప, టిడ్కో ఇళ్ళకు, జగనన్న కాలనీలకు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. రాజధాని ప్రాంతంలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలలో అక్కడి విద్యార్థులకు రాయితీ కల్పించాలని, భూ సేకరణ చట్టం ప్రకారం ఉచిత విద్య, వైద్యం అందించాలని కోరారు. తురకపాలెం గ్రామంలోని ఆసాధారణ మరణాలపై సమగ్ర నివేధిక తయారు చేయాలని, 60 ఏళ్లలోపు వయస్సుతో చనిపోయిన వారికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇ.అప్పారావు, ఎన్.భావన్నారాయణ, ఎన్.నళినీకాంత్, ఎం.రవి, బి.వెంకటేశ్వర్లు, నాయకులు ఎల్.అరుణ, కె.అజయ్‌కుమార్, వి.జవహర్‌లాల్, ఎస్.ఎస్.చెంగయ్య, పి.కృష్ణ, డి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఎవరికీ పట్టని పేదల గోడు

(మొదటి పేజీ తరువాయి)

గ్రామానికి వచ్చింది. గ్రామంలో పరిస్థితులపై సిపిఎం జిల్లా బృందం ఈనెల ఒకటో తేదీన గ్రామంలో పర్యటించిన తరువాతనే ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. అంతకు ముందు టిడిపి కార్యకర్తలు ఇద్దరు మృతి చెందిన నేపథ్యంలో ఎమ్మెల్యే రామాంజనేయులు గ్రామాన్ని సందర్శించినా ఆయన కూడా గ్రామంలోని పరిస్థితులను సీరియస్‌గా తీసుకోలేదు. తాజాగా బుధవారం డైరక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ రఘునందరావు వస్తున్నట్టు సమాచారం రాగానే ఈ శాఖ అధికారులు గ్రామానికి పరుగులు పెట్టారు.

ఇంటింటి సర్వేలోనే రక్తనమూనాల సేకరణ

తురకపాలెంలో ప్రస్తుతం పరిస్థితులు పూర్తిగా అదుపులో ఉన్నాయని జిల్లా అధికారులు ప్రకటించారు. ప్రస్తుతం గ్రామస్తులెవరూ ఆసుపత్రులలో ఇన్ పేషంట్‌గా లేరని, గ్రామంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామంలో సేకరించిన రక్తనమూనలు ఫలితాలు స్పష్టతవచ్చేందుకు శనివారం వరకు సమయం పట్టే అవకాశం ఉందన్నారు. తురకపాలెంలో మరణాలపై గురువారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వైద్యాధికారులతో సమీక్షించారు. సమావేశం అనంతరం రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండ్యన్ గుంటూరుకు వచ్చి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ తో కలసి తురకపాలెంలో పర్యటించారు. జులై, ఆగస్టు మాసాలలో ఎక్కువ మంది చనిపోయినందున అందుకు గల కారణాలను విశ్లేషిస్తున్నట్టు వీరపాండ్యన్ తెలిపారు. చనిపోయిన బాధిత కుటుంబ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రభుత్వం నుండి చనిపోయిన వారి మెడికల్ బిల్స్ తీసుకుని సీయంఆర్‌ఎఫ్ ద్వారా చెల్లిస్తామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 29 మంది మృతి చెందారని, వీరిలో ఐదుగురు డయాబెటిక్, ముగ్గురు హైపర్ టెన్షన్, ఆరుగురు హైపర్ టెన్షన్, డయాబెటిక్, ఒకరు హెచ్ఐవి, ఒకరు క్యాన్సర్, 12 మంది స్ట్రోక్, ఒకరు రోడ్డు ప్రమాదం కారణాలతో, తొమ్మిది మంది ప్రభుత్వ ఆసుపత్రిలోను, 13 మంది ప్రైవేట్ ఆసుపత్రులలోనూ, ఏడుగురు ఇంటి వద్ద మరణించారని వివరించారు. ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన ఇద్దరికీ బ్లడ్ కల్చర్ టెస్ట్‌లో మెలైడియోసిస్ నిర్ధారించామని, వీరిలో ఒకరు మరణించగా, మరొకరు కోలుకున్నారన్నారు. మరణించిన వారిలో 17 మందికి జ్వరం, ఊపిరి ఆడకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని, మరికొందరు కీళ్ల నొప్పులు, దగ్గు, తలనొప్పి ఉన్నట్లు వైద్య బృందాలు నివేదించాయని తెలిపారు. మరణించిన వారిలో ఐదుగురు స్టోన్ క్రష్, జ్యూట్ మిల్లు కార్మికులు, నలుగురు వ్యవసాయ కార్మికులు, ముగ్గురు షాపు/పాల వ్యాపారం చేసే వారు వున్నారన్నారు. గ్రామస్తులందరికి మున్సిపల్ శాఖ సరఫరా చేసే నీటికి బదులు ఆర్ డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ సరఫరా చేస్తామన్నారు. గ్రామంలో 870 గృహాలుండగా 400 ఇళ్లను సర్వే చేశామని, రెండ్రోజుల్లో మిగతా వాటిని చేస్తామని చెప్పారు. నీటి నమూనాలు పరీక్షకివ్వకగా నివేదిక సాధారణంగానే ఉందన్నారు. బ్యాక్టీరియ లాజికల్ రిపోర్ట్ అందాల్సి ఉందని చెప్పారు. సాయిల్ టెస్ట్ కూడా చేయిస్తామన్నారు. క్వారీ నుండి ఏర్పడే కాలుష్యాన్ని అధ్యయనం చేయడానికి బృందాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. పరిశీలనలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, ఆర్‌డిఒ కె.శ్రీనివాసరావు, జెడ్‌పి సిఇఒ జ్యోతిబసు, డిఎంహెచ్ఒ డాక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శ్రావణ్‌బాబు, డిపిఒ నాగసాయి కుమార్, తహశీల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చెరువులో పడి వృద్ధురాలు ఆత్మహత్య

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

చెరువులో పడి వృద్ధురాలు ఆత్మహత్య చేసు కున్న సంఘటన సత్తెనపల్లి మండలం అబ్బూరు గ్రామంలో గురువారం వెలుగు చూసింది. గ్రామా నికి చెందిన రాచమంటి సామ్రాజ్యం(54) ఉర చెరువులో పడి ఆత్మహత్య చేసుకుంది. చెరువులు మహిళ మృతదేహం ఉందన్న సమాచారం మేరకు సత్తెనపల్లి రూరల్ పోలీసులు సంఘన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని వెలికి తీశారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

దోల సుష్మ

సత్తెనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్లో యువతి అదృశ్యంపై కేసు నమోదు అయింది. సత్తెనపల్లి మండలం వెన్నదేవిలోని వావిలాలనగర్‌కు చెందిన డోలసుష్మ ఈనెల ఒకటో తేదీన స్నేహితురాలిని కలిసి వస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన తిరిగి రాలేదు. ఈ మేరకు ఆమె తల్లి సునీత సత్తెనపల్లి రూరల్ పోలీ సులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. యువతి ఆచూకీ తెలి సినవారు సత్తెనపల్లి రూరల్ సీఐ 9440796231 కి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

రేపు చీఫ్ విప్ జీవీ ప్రజాదర్బార్

ప్రజాశక్తి - వినుకొండ

నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయం లో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజాదర్బార్‌కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు.

సత్‌ప్రవర్తనతో ఉన్నత శిఖరాలకు

ప్రజాశక్తి - పెదకాకాని



మానవ జీవితంలో విద్యార్థి దశ అతి ముఖ్యమైనదని విద్యార్థి దశ నుండే మంచి ప్రవర్తన అలవాటు చేసుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చునని నార్త్ సబ్ డివిజన్ శక్తి యాప్ ఇన్చార్జులు ఎన్.నాగలక్ష్మి,బి.లలిత విద్యార్థులకు తెలియజేశారు. గురువారం మండల కేంద్రమైన పెదకాకానిలోని హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు స్పర్శ జ్ఞానం కలిగి ఉండాలని, టీజింగ్,ర్యాగింగ్,డ్రగ్స్ వంటి దుర అలవాట్లకు దూరంగా ఉండాలి అన్నారు. విద్యార్థుల పట్ల లైంగిక చర్యలకు పాల్పడితే చట్టాలు కఠినంగా ఉన్నాయని అలాంటి వాటికి పాల్పడకూడదు అని వారికి తెలియజేశారు.శక్తి యాప్ ద్వారా బాధిత మహిళలు,విద్యార్థులు తక్షణ సాయం పొందవచ్చు అన్నారు.అలాగే విద్యార్థులు ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటుంటే 112 నెంబర్లను ఆశ్రయించాలన్నారు.ఈ కార్యక్రమంలో దాదా షరీఫ్, ప్రధానోపాధ్యాయులు కె.భాస్కరరావు, ఉపాధ్యాయులు లక్ష్మీపతి,లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

ఫేక్ స్కాన్ చేశారు... నగదుతో ఉడాయించారు

ప్రజాశక్తి-ఈపూరు

ఫేక్ స్కాన్ చేసి నగదుతో నిందితులు ఉడాయించిన ఘటన మండలంలోని బొగ్గ రం సమీపంలోని హెచ్పి పెట్రోల్ బంకు వద్ద బుధవారం జరిగింది. పెట్రోల్ బంకులు పంపు బాయ్‌గా పనిచేస్తున్న షేక్ మహబూబ్ బాషా వద్దకు ఇన్నోవా కారులో వచ్చిన వ్యక్తులు రూ.2,700 లకు డీజిల్ పోయించు కొని రూ.8 వేలు నగదు కావాలని కోరగా పంపుబాయ్ స్కానర్‌కు స్కాన్ చేయాలని సూచించగా కారులోని వ్యక్తులు ఫేక్ స్కాన్ చేసి రూ.8 వేలు నగదు తీసుకొని ఉడాయిం చారు. అనంతరం నగదు లావాదేవీలు పరిశీ లించగా మోసపోయినట్లు గుర్తించారు. అంగలూరు సమీపంలోని అంగలూరు పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హెచ్ పి పెట్రోల్ బంక్ వద్దకు అదే కారులో వచ్చిన నిందితులు అక్కడ పనిచేస్తున్న పంపు బాయ్ మాచర్ల దేవయ్యను అర్జెంటుగా రూ.10 వేలు నగదు కావాలని కమిషన్‌గా రెండు వందలు ఇస్తామని ఆశ చూపి స్కానర్‌కు స్కాన్ చేసి నగదు చెల్లించినట్లు చూపారు. వాయిస్ రికార్డు రాకపోవడంతో వారిని ప్రశ్నించగా అక్కడి నుండి నిందితులు పారిపోయారు. వారు మాస్కులు ధరించి ఉన్నారని, కారుకు వెనక, ముందు భాగంలో నెంబర్ ప్లేట్ లేవని బంకు లో పనిచేస్తున్న సిబ్బంది తెలిపారు. జరిగిన ఆన్లైన్ మోసంపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు షేక్ మహబూబ్ బాషా తెలిపారు.

స్కూల్ వ్యాన్ ఢీకొని బాలికకు గాయాలు

ప్రజాశక్తి - తెనాలి

స్కూల్ వ్యాన్ ఢీకొని బాలిక తీవ్ర గాయాలపాలైన ఘటన రూరల్ గ్రామం చావావారిపాలెం వద్ద గురువారం చోటు చేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం పొన్నూరుకు చెందిన కుటుంబం పొలం పనుల కోసం వచ్చి చావవారిపాలెం వద్ద రోడ్డు వెంబడి నివసిస్తుంది. ఆరేళ్ల చిన్నారి మేఘమాల మంచినీళ్ల కోసమని రోడ్డు దాటుతుండగా అంగలకుదురుకు చెందిన ప్రైవేటు స్కూల్ బస్సు వేగంగా వచ్చి ఢీకొట్టిందని బాలిక తల్లిదండ్రులు తెలిపారు. కాలికి తీవ్ర గాయం కావడంతో బాలికను చికిత్స నిమిత్తం తెనాలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా ఈ విషయంలో స్కూల్ యాజమాన్యం తమను బెదిరిస్తున్నట్లుగా బాధిత కుటుంబం వాపోయింది. ఘటనపై పోలీసులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

మహారాజశ్రీ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు విజయవాడ
OS.NO. 1304/2020

Between:
Union Bank of India, Poranki Branch, Poranki ... వాది.
AND
Kurre Anitha and Others ..... ప్రతివాది.
To.
D2: Annapureddy Srikanth Reddy, S/o. Prasad Reddy, D.No. 15-18-24, Maruthi Nagar, 1st Lane, Near Mani Hotel Center, Kothapeta, Guntur-522001.

పై నెంబరు గల దావాలో ప్రతివాది అయిన **D2** అను మీకు నోటీసు నిమిత్తం **ది.19-09-2025వ** తేదిన పై కోర్టు వారు వాయిదా వేసినారు కావున సదరు తేదిన మీరు గాని మీ తరపున ప్లీడరు గారు గాని పైన తెలిపిన కోర్టు వారి ఎదుట **ది.19-09-2025వ తేది ఉదయం 10.30 ని.లకు** పై కోర్టు లో హాజరై తగిన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున పై నెంబరు దావాలో విచారించగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(By Order of the Hon'ble Court)

ఇట్లు
యం.డి ప్రభాకర్, M.Com, LL.M., న్యాయవాది,
డి.నెం.31-16-30, బుల్లెమ్మ వీధి, మాచవరం,
విజయవాడ-520004. **ఫోన్: 9290055959**
email: advdurgaprabhakar@gmail.com

ఒరిజినల్ సర్టిఫికెట్స్ పోయినవి

పల్నాడు జిల్లా, నరసరావుపేట పట్టణం, R/D No.11-2-52, నవోదయ నగర్ AP-522601,కు చెందిన చాగలమర్రి బాజి S/o సుభాని అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా ది.25-08-2025 న 10 వ తరగతి (Roll No.1114111099) ఒరిజినల్ సర్టిఫికెట్, ట్రాన్ఫర్ మరియు స్టడీ సర్టిఫికెట్ లను జిరాక్స్ తీయించేందుకు స్టేషన్ రోడ్డుకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఎక్కడో పడిపోయినవి. ఎంత వెదికినను దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రెస్ నందు లేదా సెల్ నెం. 7075753165 నందు సంప్రదించగలరని మనవి.

పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు : పిడుగురాళ్ళ
ఓ.యస్.నెం. 226/2021

బిట్వీన్ :
ఏలూరి ఆనందకుమార్ ... ప్లెయింటిఫ్
మరియు
ఆరేటి సర్వేశ్వరరావు .... రెస్పాండెంట్

మా క్లయింట్ పైన నెంబర్ ఓ.యస్.నెం. 226/2021లో మీరు రెస్పాండెంట్ అయినందున మా క్లయింట్ కోర్టు ద్వారా మీకు అనేక మందులు నోటీసులు పంపించియున్నారు. కాని మీరు కావాలనే కోర్టు నుండి వచ్చిన నోటీసులను తీసుకోవటం లేదు. కనుక కోర్టువారు ప్రత్యామ్నాయ సర్వీసు క్రింద పేపరు పబ్లికేషన్‌కి ఇవ్వమని మీరు నోటీసు తీసుకొని వెంటనే మీరు కాని మీ తరఫు లాయరు కాని అటెండు అయి ది. 09-09-2025 మీ ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనియెడల మీ పరోక్షమున వాయిదారోజు తీర్మానించ గలరు. శ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టువారు

తేది : 04-09-2025
పిడుగురాళ్ళ.

ఇట్లు
ప్లెయింటిఫ్ అడ్వకేట్,
పి.మాణిక్యం,
అడ్వకేట్, పిడుగురాళ్ళ.
సెల్ : 81069 29035

IN THA HONARABUL ADDITIONAL JUNIOR CIVIL JUDGE COURT : CHILAKALURIPET.
I.A.No. 2958/2024 in O.S.No.326/2024.

Between
షేక్ అహ్మద్ ....పిటిషనర్
దేవినేనిసాంబశివరావు ....రెస్పాండెంట్

I.A.NO. 2958 /2024 NOTICE TO THE RESPANDENT/DEFEDENT....

ఇందుమూలముగా పైన చెప్పబడిన ధావానందు ప్రతివాది అయిన దేవినేని సాంబశివరావు తండ్రి పిచ్చయ్య అను మీ పై ఇందలి వాది టెంపరరీ ఇంజక్షన్ కొరకై పిటిషన్ ఐ.ఏ. నెం.2958/2024 గా పైన చెప్పబడిన కోర్టులో దఖలు చేసి ఉండి పైచెప్పబడిన ఐ.ఏ. నందు నువ్వు రెస్పాండెంట్ అయి ఉన్నందున నీకు పలుమార్లు పై చెప్పబడిన గౌరవ కోర్టు వారి ఆదేశానుసారము నోటీసులు ఇందలి పిటిషనర్ పంపి ఉండగా నీవు ఉద్దేశ పూర్వకముగా గౌరవ కోర్టు వారి నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందు న గౌరవ కోర్టు వారి ఆదేశానుసారము ఇందులో పిటిషనర్ నీకు ఈ పత్రిక ప్రకటన ద్వారా ఈ విషయాన్ని తెలి యజే యునది ఏమనగా మీరు పై చెప్ప బడిన ఐ.ఏ.నెం.2958/2024 వ ది: 25.9.2025 న మీ హాజరు నిమిత్తము వాయిదా వేయటమైన ది. కావున రెస్పాండెంట్ అయినా మీకు తెలియజేయునది ఏమనగా మీరు ది: 25.9.2025వ తేదీన సమయం ఉదయం 10 గంటలకు వై చెప్పబడిన గౌరవ కోర్టులో హాజరు అయి మీ యొక్క అభ్యంతరాలను మీరు గాని, మీ న్యాయవాది ద్వారా గాని తెలియపరచ వలసినదిగా గౌరవ కోర్టు వారు ఆజ్ఞాను సారము మీకు తెలియ పరచడమైనది. లేని ఎడల పైన చెప్పిన చెప్పబడిన ఐ.ఏ. నెంబర్ 2958/2024 నందు మీకు పరోక్షంగా పై చెప్పబడిన గౌర వ కోర్టు వారు తగిన ఉత్తర్వులను జారీ చేయునని మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వాల ప్రకారం)
వాయిదా తేదీ: 25.9.2025

ఇట్లు
తోట శివరామకృష్ణ, న్యాయవాది,
చిలకలూరిపేట, పల్నాడు జిల్లా,
ఆంధ్ర ప్రదేశ్, సెల్ నెంబర్..6281034232..

నోటీసు
మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారికి
I.A. No.324/2025 in O.S. 61 / 2025

Between :
1) పుల్లగూర రాజా
2) పుల్లగూర రక్షిత్
మైనర్లు అయినందున గార్డియన్ తల్లి పుల్లగూర మౌనిక .... వాదులు

Vs

పుల్లగూర సుధీర్ మరియు ముగ్గురు ....ప్రతివాదులు

1) **Defendant No.1 /Respondent No.1 -**
పుల్లగూర సుధీర్ S/o రాజా, వయస్సు 41 సం॥ లు, నివాసము డోర్ నెం. 2-771, సాయి అపార్టుమెంటు దగ్గర, సాంబశివనగర్, చిలకలూరిపేట టౌన్, చిలకలూరిపేట మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబరు దావాలో మీరు 1వ ప్రతివాది అయి ఉన్నారు. మీపై మరియు ముగ్గురు ప్రతివాదులపై జాయింటు కుటుంబ ఆస్థి భాగపంపిణీ కోసం మీపై వాదులు దావా దాఖలు చేసియున్నారు. దావాతో పాటుగా జాయింటు కుటుంబ ఆస్థులను వాదులకు తెలియకుండా ఎటువంటి క్రయ విక్రయములు జరుపకుండా ఐ.ఎ.నెం. 324/2025 గా ఇంజక్షన్ దాఖలు చేసియున్నారు. పై నెంబరు దావాలో మరియు ఐ.ఎ. పిటీషన్లో 1వ ప్రతివాది అయిన మీకు నోటీసులు శ్రీ కోర్టు వారి ద్వారా పంపగా, మీకు ముట్టనందున, మీకు ఈ పేపరు నోటీసు నిమిత్తమై, శ్రీకోర్టువారు ది.08-09-2025 వ తేదీకి వాయిదా వేసినారు. వాయిదా రోజు ఉ॥ 10-30 ని॥ లకు, మీరు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని లేదా ప్లీడరు గారి ద్వారాగాని హాజరై మీకు ఆక్షేపణలు ఉన్న తెలుపు కోవలసినది. లేనియెడల, మీ పరోక్షమందు, విచారించి తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడ మైనది.

వాయిదా తేది. 08-09-2025

ఇట్లు
శ్రీ కె. యస్. ఆర్. ఆంజనేయులు
బి. గోపిరాజు,
పిటీషనర్ తరుపు అడ్వకేట్,
నరసరావుపేట. సెల్. 9390511530

NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
I.A.NO.207/2025 IN DISPUTE NO.28/2025

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER .
...PETITIONER/DISPUTANT
AND
MR.K.BHUSANKARA RAO AND OTHERS
... RESPONDANTS/OPPONENTS

TO
RESPONDENT/OPPONENT NO.2:
MR. MOPIDEVI NAGA RAJU, S/O. ADISESHU, A/A.43 YEARS, OCC: PROP. M/S.HARSHA AQUA FARMS, AGK PETA, NIZAMPATNAM. R/O.F.NO.211, MAPPLE BLOCK, RAIN TREE PARK APARTMENTS, OPP: NAGARJUNA UNIVERSITY, KAJA (P), MANGALAGIRI (M), GUNTUR DIST.

పై నెంబరు గల పిటీషను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందులకు ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది. 20-9-2025న ఉదయం 10-30 గం.లకు పై నెంబరు గల Dy. Registrar of Chits Narasaraopet. వారి కోర్టులో వాయిదా వున్నందున మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల మీ పరోక్షమందు పిటీషను విచారించి తీర్మానించబడును.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
I.A.NO.233/2025 IN DISPUTE NO.29/2025

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER
...PETITIONER/DISPUTANT
AND
MRS.P.PUSHPALATHA AND OTHERS
... RESPONDANTS/OPPONENTS

TO
RESPONDENT/OPPONENT NO:3.
MR.NELATURI RAMESH BABU, S/O.N.CHINNAIAH (LATE), A/A.49 YEARS, W/AS.SR.ASST., O/O. AAO/ERO/APCPDCL, SATTENAPALLI. R/O. D.NO.26-27-104, '0' LINE, A T AGRAHARAM, GUNTUR.

పై నెంబరు గల పిటీషను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందులకు ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది. 20-9-2025న ఉదయం 10-30 గం.లకు పై నెంబరు గల Dy. Registrar of Chits Narasaraopet. వారి కోర్టులో వాయిదా వున్నందున మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల మీ పరోక్షమందు పిటీషను విచారించి తీర్మానించబడును.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.65/2025

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.V.JEENNIAH AND OTHERS
...OPPONENTS

TO
OPPONENT NO.3: MR.PAYARDU SATISH, S/O.PETER JOSEPH, A/A. 41 YEARS, W/AS.JR.ASST., ST.JOSEPHS HIGH SCHOOL, RENTACHINTALA (P&M), PALNADU DIST. R/O.D.NO. 125-64, NEAR APPOSTLE CHURCH, GOLLAVARIPALEM ROAD, GORANTLA, GUNTUR.

Please take notice that the above dispute is filed against Opponent No.3 of you and 4 others for recovery of Rs.4,69,830/- (Rupees FOUR LAKHS SIXTY NINE THOUSAND EIGHT HUNDRED AND THIRTY ONLY) and the same is posted to 20-09-2025 for the appearance of you i.e., Opponent No.3 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.64/2025

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MRS.K.INDIRA AND OTHERS
...OPPONENTS

TO
OPPONENT NO.1: MRS.KANNA INDIRA, W/O.KANNA BHUSANKARA RAO, A/A.44 YEARS, OCC:DENTAL DOCTOR, R/O.F.NO.721, MAPPLE BLOCK, RAIN TREE PARK APARTMENTS, OPP: NAGARJUNA UNIVERSITY, KAJA (P), MANGALAGIRI.
OPPONENTNO.2. MR.KANNA BHUSANKARA RAO, S/O.K.SRIMANNARAYANA, A/A.44 YEARS, OCC: PROP.M/S.KSL SEA FOODS, GOKARNA MATAM ROAD, NIZAMPATNAM. R/O.F.NO.721, MAPPLE BLOCK, RAIN TREE PARK APARTMENTS, OPP: NAGARJUNA UNIVERSITY, KAJA (P), MANGALAGIRI.
OPPONENT NO.3.MR.MOPIDEVI NAGA RAJU, S/O.M.ADISESHU, A/A.43 YEARS, OCC:PROP.M/S.HARSHA AQUA FOODS, AGKPETA, NIZAMPATNAM. R/O.F.NO.211, MAPPLE BLOCK, RAIN TREE PARK APARTMENTS, OPP: NAGARJUNA UNIVERSITY, KAJA (P), MANGALAGIRI.

Please take notice that the above dispute is filed against Opponent Nos.1,2 and 3 of you and 3 others for recovery of Rs.2,30,411/- (Rupees TWO LAKHS THIRTY THOUSAND FOUR HUNDRED AND ELEVEN ONLY) and the same is posted to 20-09-2025 for the appearance of you i.e., Opponent Nos.1,2 and 3 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT.

ముఖ్యమంత్రిని కలిసిన కొమ్మాలపాటి శ్రీధర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ గురువారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పల్నాడు జిల్లాకు సంబంధించి చేపట్టాల్సిన పలు అభి వృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రితో కొమ్మాలపాటి చర్చిం చారు. తన సూచనల పట్ల ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని కొమ్మాలపాటి తెలిపారు.

చంద్రబాబును కలిసిన కొమ్మాలపాటి శ్రీధర్

పవన్ కళ్యాణ్‌ను కలిసిన ఎమ్మెల్యే అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి కె.పవన్ కళ్యాణ్‌ను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం తన క్యాంపు కార్యాలయంలో కలిశారు. నియోజక వర్గంలో గ్రామీణ ప్రాంతాల రోడ్ల దుస్థితి వివరించి నిర్మాణం మరమ్మతుల కోసం పంచాయతీ రాజ్ శాఖ నుండి రూ.50 కోట్లతో పాటు కోటప్పకొండ గిరి ప్రదర్శన రోడ్డు నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే వినతి పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. త్వరలో కోటప్ప కొండ త్రికోటేశ్వరున్ని దర్శించుకుంటానని మంత్రి చెప్పినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట టిడిపి రొంపిచర్ల మండల ప్రధాన కార్యదర్శి గాడిపర్తి సురేష్ ఉన్నారు.

పవన్‌కళ్యాణ్‌ను కలిసిన ఎమ్మెల్యే అరవిందబాబు

పారిశుధ్య కార్మికుల కుటుంబాలకు అవగాహన

ప్రజాశక్తి - వినుకొండ

కమిషనర్ ఎం.సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో డంపింగ్ యార్డులో చెత్తను ఏరుకొని జీవనం సాగిస్తున్న కుటుంబాలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. యూనియన్ గవర్నమెంట్, కేంద్ర సామాజిక న్యాయ శాఖ, పట్టభివృద్ధి శాఖ, పంచాయతీ రాజ్ శాఖ సమ్మిళితంగా చేపట్టిన నమస్తే పథకం కింద పారిశుధ్య కార్మికులైన చెత్త ఏరుకుని జీవించే వారిని గుర్తించి అవగాహన కార్యక్రమం చేపట్టారు. పట్టణ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్ తెలిపారు. వేస్ట్ పికర్స్, రాగ్‌పికర్స్ పథకంలో కార్మికుల పేర్లు నమోదు చేసుకోవడం వల్ల సామాజిక న్యాయం, గౌరవం భద్రత కల్పిస్తారని తెలిపారు.

బృందం సభ్యులకు స్థలాలను చూపిస్తున్న తహశీల్దార్

కేంద్రీయ విద్యాలయ తాత్కాలిక భవనాల పరిశీలన

ప్రజాశక్తి - మాచర్ల

కేంద్రీయ విద్యాలయ తాత్కాలిక భవనాలను గురువారం అధికారుల బృందం పరిశీలించింది. మాచర్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న కేంద్రీయ విద్యాలయానికి కేటాయించిన స్థలాన్ని, ప్రస్తుతానికి తాత్కాలికంగా నిర్వహించేందుకు కేటాయించిన భవనాలను కమిటీ వారు స్థానిక రెవెన్యూ మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. స్థానిక ఎస్కే బిఆర్ డిగ్రీ కళాశాల సమీపంలోని కేంద్రీయ విద్యాలయానికి కేటాయించిన స్థలాన్ని, నిర్మాణం పూర్తయ్యే వరకు తాత్కా లికంగా నిర్వహించేందుకు స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలోని భవనాలను పరిశీలించారు. కేంద్రీయ విద్యా లయాల సంస్థ అసిస్టెంట్ కమిషనర్ ఏ ఇజ్రాయిల్, విజయవాడ కళాశాల ప్రిన్సిపాల్ ఆదిశేష శర్మ నాదెండ్ల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, తహశీ

కౌలురైతులకు గుర్తింపు కార్డులు దక్కేనా ?

ప్రజాశక్తి - పెదకూరపాడు

అర్హులందరికీ కౌలు కార్డులు దక్కుతాయా అని సందేహం తలెత్తుతోంది. మండలంలో 20గ్రామాలు ఉన్నాయి. అందులో సొంత వ్యవసాయ భూమి అర ఎకరం, ఎకరం, రెండెకరాలు లోపు ఉన్న రైతులు ఎక్కువగా ఉన్నారు. వీరిలో 60 శాతానికి పైగా కౌలుకు తీసుకొని సాగు చేసేవారు ఉన్నారు. ప్రభుత్వం మండలానికి 2429 కౌలుకార్డులు ఇవ్వాలని కనీస లక్ష్యంగా పెట్టుకుంది. కానీ ఇప్పటివరకు కేవలం 1103 మాత్రమే ఇవ్వగలిగారు. మిగిలినవి పూర్తి చేయటానికి ఎంత కాలం పడుతుందో తెలియదు. ప్రస్తుతం యూరియా కొరత వల్ల ఎకరానికి బస్తా, రెండు బస్తాలు చొప్పున ప్రభుత్వం అందిస్తోంది. కార్డు లేకపోవడం వల్ల ప్రవేటు వ్యాపారుల దయాదక్షిణ్యాలపై ఆధార పడాల్సి వస్తోంది. పంట అమ్ముకోవటానికైనా కౌలు కార్డులు ఎంతో ఉపయోగం.. కార్డు లేనివారు పండించిన పంట ను ప్రైవేటు వారు ఇచ్చిన ధరకు తెగఅమ్ముకోవాల్సిన పరి స్థితి ఉంటోంది. అధికారులు స్పందించి కౌలుకార్డులు మం జూరుకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

కౌలు కార్డు ఇవ్వడం లేదు నీలాంబరం

మండలంలోని లింగంగుంట్ల గ్రామానికి చెందిన కౌలు రైతు నీలాంబరం తనకు కౌలు కార్డు ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు కార్డు దరఖాస్తు చేసుకోవ డానికి భూ యజమాని అంగీకరించడం లేదు. అధికారులు పాస్ పుస్తకం తప్పని సరిగా కావాలని చెబుతు న్నారు. దీంతో కౌలు కార్డు రాని పరిస్థితి ఉందన్నారు. పంట వేశామా లేదా అని ప్రభుత్వ అధికారులు విచారించి కౌలు కార్డు ఇవ్వాలి.

షరతులు లేకుండా కౌలు కార్డులు ఇవ్వాలి

కౌలు రైతులకు ఎటువంటి షరతులు లేకుండా కౌలు కార్డులు ఇవ్వాలని పెదకూర పాడు నియోజకవర్గ నాయకులు తిమ్మిశెట్టి హనుమంతరావు డిమాండ్ చేశారు. వ్యవ సాయ శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు విచారించి అర్హులందరికీ కార్డులు ఇవ్వాలన్నారు. కార్డు లేకపోతే నష్టం జరుగుతుం దని వివరించారు. వెంటనే అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే ఫిర్యాదు చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రైతులకు కావాల్సిన యూరియా, డిఏపి, ఇతర కాంప్లెక్స్ ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పి.అరుణ్ బాబు హెచ్చరించారు. ఎరువుల సరఫరా సమస్య లపై జిల్లా వ్యవసాయ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని సమస్య తలెత్తితే 8332066633 నెంబరుకు ఫిర్యాదు చేయెుచ్చన్నారు. యూరియా, ఇతర ఎరువుల సరఫరాలో సమస్యలు, అక్రమాలు, అక్రమ రవాణా అడ్డుకునేందుకు పోలీసు, రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో తనిఖీ బృందాలు ఏర్పాటు చేశామన్నారు

ప్రజాశక్తి-ఈపూరు

ఎరువుల కొరత సృష్టించే దుకాణాల నిర్వాహకులపై చట్ట పరమైన చర్యలు ఉంటాయని తహశీల్దార్ ఎ నళిని అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు గ్రామంలోని రామకృష్ణ పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్స్, మన గ్రోమోర్ దుకాణాలలో నిల్వ ఉన్న ఎరువులను ఏవో రామారావు తో కలిసి ఆమె గురువారం తనిఖీ చేశారు.స్టాక్ రిజిస్టర్, బిల్లు పుస్తకాలు, ఈపాస్ మిషన్‌లో ఉన్న స్టాకు గోదాము లలో ఉన్న స్టాక్‌ల వ్యత్యాసాలను పరిశీలించారు. ఎరువులు కొను గోలు చేసే రైతులకు లింకు ప్రొడక్ట్స్ అమ్మకూడదని దుకాణ యజమానులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం జరిపే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

రైతులకు అవసరమేరకు యూరియా అందుబాటులో ఉందని మాచర్ల మార్కెట్‌యార్డు చైర్మన్ మల్లేశ్వరి మధుయాదవ్, మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావులు తెలిపారు. గురువారం మాచర్ల పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డ్ గోడౌన్లలోని యూరియా నిల్వలను వారు పరిశీలించి మాట్లాడారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం 40 శాతం అదనంగా మన రాష్ట్రానికి యూరియా నిల్వలు వచ్చాయనీ, ఎక్కడా రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ప్రతి గ్రామంలో కూడా రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు యూరియా, ఎరువులు, యంత్ర పరికరాలు కూడా ప్రభుత్వం తక్కువ ధరకు అందిస్తుందన్నారు. అవసరం మేరకు మాత్రమే యూరియా కట్టలు తీసుకెళ్లాలని సూచించారు.

టెండరు ప్రక్రియలో జిల్లా పరిషత్ ఆదాయానికి రూ.లక్షల్లో నష్టం!

ప్రజాశక్తి-చిలకలూరిపేట

టెండరు ప్రక్రియలో ఎక్కువ మంది పాల్గొనకుండా చేయటంతో జిల్లా పరిషత్ ఖజానాకు జమకావాల్సిన ఆదాయానికి గండి పడింది. మేజర్ పంచాయతీ గణపవరం గ్రామంలో జిల్లాపరిషతుకు సంబంధించి 528/సి/ఏ1 సర్వే నెంబరులో 30సెంట్ల విస్తీర్ణం గల స్థలం, అందులోని దుకాణాలకు గురువారం షార్టెండరు, బహిరంగవేలం నిర్వహించారు. జిల్లా పరిషత్ అధికారులు టెండరు విలువ ఏడాదికి రూ.1.50వేలు చొప్పున మూడేళ్ళ కాలపరిమితికి పిలిచారు. ఇన్చార్జి ఎంపీడీవో స్వరూపరాణి, పంచాయతీ కార్యదర్శి మారుతీబాబు, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ సైదారావు ఆధ్వర్యంలో షార్టు టెండరు జరగ్గా, బయటి వ్యక్తులు పాల్గొనకుండా గ్రామానికి చెందిన అధికార నేత అడ్డుకోవడంతో పలువురు భయపడి వెనుదిరిగారు. గతంలో టెండరు దక్కించుకున్న కోలా విజయలక్ష్మీ, మరో ఇరువురు టెండర్లు వేశారు. హెచ్చు టెండరుదారుగా కోలా విజయలక్ష్మీ ఏడాదికి రూ.1.60లక్షలకు టెండరు వేశారు. అయితే మిగిలిన ఇరువురు బహిరంగ వేలం నిర్వహించాలని కోర టంతో వేలం నిర్వహించారు. కోలా విజయలక్ష్మి రూ.1.75 లక్షలకు వేలంపాడి హెచ్చు పాటదారుగా నిలిచారు. ఆమెకే టెండరు ఖరారు చేశారు. టెండరు ప్రక్రియలో ఇతరులు పాల్గొనేందుకు అవకాశం కల్పించి ఉంటే అదే టెండరుకు రూ.2 నుంచి 3లక్షలు నష్టం వాటిల్లి ఉండేదనీ, జిల్లా పరిషత్‌కు ఆదాయం సమకూరి ఉండేదని స్థానికులంటున్నారు.

సెపక్ తక్రా జిల్లా జట్ల ఎంపిక

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పల్నాడు జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్‌జూనియర్ బాలబాలికల జిల్లాజట్ల ఎంపికలు సత్తెనపల్లి మండలం నందిగామ జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం జరిగాయి. ఎంపికలకు పల్నాడు జిల్లా నుంచి బాలుర విభాగంలో 35 మంది బాలికల విభాగంలో 20 మంది పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 12 13 తేదీల లో అనంతపురం జిల్లా ఉరవకొండలో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ చాంపియన్ షిప్‌లో పాల్గొంటారని పల్నాడు జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ కార్యదర్శి పి.శివరామకష్ణ తెలిపారు. సెలక్షన్ కమిటీ సభ్యులుగా లాకుపిచ్చయ్య, బి.అనిల్‌దత్త నాయక్ వై.చిరంజీవి వ్యవహరించారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ అండర్ 19 కార్యదర్శి జి.నరసింహారావు ఆదిత్య ఫిజికల్ ఎడ్యుకేషన్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ దాసరి కోటేశ్వరరావు, విద్యాకేంద్రం జూనియం, డిగ్రీకళాశాలల డైరెక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు కాకరపర్తి శ్రీనివాసరావు, తోక సోమనాథ్ వ్యాయామ ఉపాధ్యాయులు గండు సాంబశివరావు, కె.కిరణ్‌కుమార్, ప్రసన్న, మెహబూబి పాల్గొన్నారు.

సెపక్ తక్రా జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

బాలుర జట్టు

కె.చిరంజీవి (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (నందిగామ), యమ్.మనోహర్ (నందిగామ), డి.జాన్సన్ (నందిగామ), కె.శ్రీనాథ్ (75తాళ్ళూరు), టి.ప్రవీణ్ కుమార్ (గురుకుల పాఠశాల సత్తెనపల్లి), స్టాండ్‌బైలుగా ఆర్.సంతోష్, కె.శామ్యూల్ రాజు, కె.సాత్విక్

బాలికల జట్టు

ఒ.దీవెన (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (నందిగామ) పి.గాయత్రి(మాదల), కె.గీతిక (మాదల), బి.కెజియా (గురుకుల పాఠశాల సత్తెనపల్లి), బి.అహల్య (కెజిబివి సత్తెన .పల్లి), స్టాండ్‌బైలుగా డి.స్వరూప, కె.ధేరిస్సారాణి, కె.సంగీత.

పిల్లల్ని బడిలో చేర్పించిన అధికారులు

పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

బడిఈడు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సత్తెనపల్లి మండల విద్యాశాఖ అధికారి-2 ఎ.రాఘవేంద్రరావు తల్లిదండ్రులకు వివరించారు. సత్తెనపల్లి మండలం దూళిపాళ్ల స్పిన్నింగ్ మిల్ ఏరియాలో విద్యాశాఖ అధికారులు బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించారు. మండల విద్యాశాఖ అధికారి రాఘవేంద్రరావు వెన్నదేవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్నరాజు కంకణాలపల్లి ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి బృందంగా ఏర్పడి పిల్లల తల్లిదండ్రులకు చదువు ప్రాముఖ్యతను తెలియజేసి వారిని బడిలో చేర్పించారు. నలుగురు పిల్లలను ఆరో తరగతిలో చేర్పించారు. సిఆర్పిలు రాంప్రసాద్ నరేంద్ర పాల్గొన్నారు.

8న ఉచిత మెగా గుండె వైద్యశిబిరం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామంలో ఈనెల 8వ తేదీన ఉచిత మెగా గుండె వైద్య శిబిరం గ్రామ సర్పంచ్ దేరంగుల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు గ్రామ పెద్ద శేర్రెడ్డి గోపిరెడ్డి, రామిశెట్టి సైదారావు సూచనలతో మెగా వైద్య శిబిరం గ్రామ ప్రజల సౌకర్యార్థం నిర్వహించనున్నామన్నారు. గ్రామంలోని పాత సచివాలయం వద్ద ఉదయం 9:30 నుంచి 4 గంటల వరకు శిబిరం నిర్వహిస్తామన్నారు. ఈ శిబిరంలో విజయవాడకు చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు హెల్ప్ హాస్పిటల్ వైద్య బృందం పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సువర్ణ అవకాశాన్ని గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

109 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి-ఈపూరు

జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని కొచ్చర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 109 మంది విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు గురువారం నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు తెలిపారు. వైద్య పరీక్షలలో 18మంది విద్యార్థులకు దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించి వారికి కళ్ళజోళ్లను అందజేయ నున్నట్లు ఆప్తాలమిక్ అధికారి ఎ.గురుస్వామి పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, ఏఎన్ఎం సునీత, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కాసు మహేష్‌రెడ్డిపై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయండి : వైసిపి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలని వైసిపి పల్నాడు జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి డిమాండ్ చేశారు.నరసరావుపేట పట్టణం గుంటూరు రోడ్డులోని వైసిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకుని అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల గురజాలలో జరిగిన బాబు షఉరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంలో మహేష్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి వారిపై టిడిపి వారు కర్రలతో దాడులు చేస్తున్నారని వైసిపి అధికారంలోకి వచ్చాక వైసిపి వర్గీయులు గొడ్డళ్లతో వస్తారని చేసిన వ్యాఖ్యలను టిడిపి దౌర్జన్యాలను నియంత్రించే ఉద్దేశ్యంతో చేసినవన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. కాసు మహేష్ రెడ్డిపై నమోదు చేసిన అక్రమ కేసులు సుమోటో గా ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంస్కృతి సమాజానికి మంచిది కాదన్నారు.

అంగన్‌వాడీల వేతనాలు పెంచకపోతే సమ్మె చేస్తాం

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరాయమ్మ

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్రంలో అంగన్వాడీలకు కూటమి ప్రభుత్వం వేతనాలు పెంచకపోతే సమ్మెలోకి వెళ్తామని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరాయమ్మ అన్నారు. గురువారం రాత్రి మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మంగళగిరి ప్రాజెక్ట్ మహాసభ కె.హేమలత అధ్యక్షతన జరిగింది. సుబ్బరాయమ్మ మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఏర్పడి 50 సంవత్సరాల అయిందని ఈ కాలంలో యూనియన్ అనేక అనేక సమస్యలపై పోరాడి పరిష్కరించు కున్నామని తెలిపారు. దేశంలో గుజరాత్, కర్ణాటక రాష్ట్రాలలో అంగన్వాడీలు వారు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేసి సాధించుకోవడం జరిగిందని అన్నారు. గ్రాట్యుటి దేశవ్యాప్తంగా మూడు రాష్ట్రాల్లో సాధించుకోవడం జరిగిందని అన్నారు. గుజరాత్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సాధించడం జరిగిందని అన్నారు. గుజరాత్ రాష్ట్రంలో అంగన్వాడీలు పెద్ద ఎత్తున పోరాటాలు చేసి కోర్టులకు వెళ్లి భారీ ఎత్తులో వేతనాలు పెంచుకోవడం జరిగిందని అన్నారు. కానీ అక్కడ పాలకులు, అమలు చేయడం లేదని అమలు కోసం ఆందోళన చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న అంగన్వాడీల సమస్యలపై మాట్లాడే ప్రజాప్రతినిధులు లేరని అన్నారు. కార్మిక వర్గం తరపున మాట్లాడే ప్రతినిధులు లేకపోవడం దురదఅష్టకరమని అన్నారు. వైసిపి, టిడిపి కూటమి నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ధర్నాలు చేయమని ప్రోత్సహిస్తారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ధర్నాలు చేయవద్దని నియంతల వ్యవహరిస్తున్నారని విమర్శించారు. 42 రోజులు సమ్మె చేసినప్పుడు కూటమి నాయకులు అంగన్వాడి ల సమ్మె టెంటల్ దగ్గరకు వచ్చి మద్దతు పలికి అధికారంలోకి వస్తే సమస్యలన్నీ పరిశీలిస్తామని చెప్పడం జరిగిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి దలష్టికి ఒక ఎమ్మెల్యే గాని, మంత్రి గాని అంగన్వాడీల సమస్యలపై మాట్లాడడం లేదని అన్నారు. ఈ సంవత్సర కాలంలో అనేక జీవోలను యూనియన్ చేసిన పోరాటాల పలితంగా సాధించుకోవడం జరిగిందని అన్నారు. అంగన్‌వాడీల సమస్యలపై మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి వినతి పత్రాలు అందజేసినప్పటికీ పరిష్కరించడం లేదని అన్నారు. పాదయాత్ర సందర్భంగా అంగన్‌వాడీల సమస్యలన్నీ అధికారంలోకి రాగానే పరిష్కారం చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చారని విమర్శించారు. రాష్ట్రంలో ఫోన్ల యాప్‌ల ద్వారా అంగన్వాడీలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరిగిందని అన్నారు. సమస్యను పరిష్కరి ంచకపోవడంతో గత నెల నాలుగో తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయడం వలన కొంతవరకు యాప్ల బెడద తగ్గిందని అన్నారు. నిరంతరం అంగన్వాడీల సమస్యలపై పోరాడేది సిఐటియు యూనియన్ మాత్రమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు నిధులను తగ్గించడం వలన, అంగన్వాడీ కేంద్రాలను కుదించాలని ప్రయత్నిస్తుందని అన్నారు. రానున్న కాలంలో ఎలిమెంట్ స్కూల్లో అంగన్వాడీ కేంద్రాలను కలపాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా అంగన్వాడీలు సంఘటితంగా ఉండి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ నెలలో జరిగే జిల్లా మహా సభలను, ఆంధ్రప్రదేశ్లో జరిగే అంగన్వాడి యూనియన్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఏవియన్ కుమారి, మంగళగిరి ప్రాజెక్టు యూనియన్ గౌరవాధ్యక్షులు వేముల దుర్గారావు, సిఐటియు మంగళగిరి పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ పాల్గన్నారు. అనంతరం నూతన కమిటీని 11 మందితో ఎన్నుకున్నారు. ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మంగళగిరి ప్రాజెక్ట్ గౌరవాధ్యక్షులుగా వేముల దుర్గారావు, కార్యదర్శిగా కె హేమలత, అధ్యక్షురాలుగా యు రుక్మిణి, కోశాధికారిగా జి సుజాతలను ఎన్నుకున్నారు.

మాట్లాడుతున్న ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరాయమ్మ

మంగళగిరి వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలోని డీసీఎంఎస్ కేంద్రం వద్ద యూరియా కోసం ఉన్న రైతులు

యూరియాను నిల్వ చేసుకోవద్దు.. సరిపడా ఉంది : ఏవో

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి మండలంలో తొమ్మిది వేల ఎకరాలు పంటలు సాగుతున్నాయని ఖరీఫ్ సీజన్ కు కావలసినంత యూరియా ఉందని మండల వ్యవసాయ అధికారి శైలజ రాణి తెలిపారు. మంగళగిరి మండలంలో ఉద్యానవన పంటలు గాని, వరి పంటలు గాని 9000 ఎకరాలు సాగుతున్న అని తెలిపారు. ఖరీఫ్ సీజన్ కు యూరియా 1620 మెట్రిక్ టన్నులు అవసరం గా ఉందని అన్నారు. ఈ నెల వరకు 810 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయబడింది అని తెలిపారు. అయితే రైతులు మొక్కజన్న పంట కోసం యూరియా తీసుకెళ్లి నిల్వలు చేసుకున్నట్లుగా తెలిసిందని, అయితే ఈ సీజన్ వరకు సరిపడా యూరియా మంగళగిరి మండలానికి ఉందని తెలిపారు. ఎవరు యూరియా నిల్వలు చేసుకోవద్దని చెప్పారు. డీసీఎంఎస్, పిఎసిఎస్, ఆర్ఎస్ కేంద్రాల ద్వారా యూరియా సరఫరా చేయబడుతుందని తెలిపారు.

యూరియా కోసం రైతులు పడిగాపులు..

కాగా మంగళగిరి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో గల డీసీఎంఎస్ కేంద్రం వద్ద గురువారం రైతులు యూరియా కోసం పడి గాపులు కాశారు. ఆధార్ కార్డు ఫోన్ నెంబర్తో లింక్ అయ్యి, జిరాక్స్ కాపీ అందజేస్తే ఒక్కొక్క రైతుకు రెండు కట్టలు యూరియా అందజేస్తున్నారు. దుగ్గిరాల, తాడేపల్లి మండలానికి చెందిన రైతులు కూడా ఇక్కడకు వచ్చి తీసుకెళ్తున్నారు. ప్రస్తుతం వరికి వేయడానికి యూరియా అవసరమవుతుందని రైతులు తెలిపారు.

పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - పెదకాకాని

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని గురువారం మండల కేంద్రమైన పెదకాకానిలోని సచివాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ అన్ని రకాల నిత్యవసర సరుకులు పెరిగాయని పెరిగిన ధరలకు అనుకూలంగా గ్రామపంచాయతీ కార్మికులకి కనీస వేతనం ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని సబ్బులు నూనె యూనిఫామ్ గుర్తింపు కార్డులు గ్లౌజులు ఇవ్వాలని వారం తపు సెలవులు క్యాజువల్ లీవులు ఇవ్వాలని టెండర్ సిస్టం రద్దు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని అన్నారు మార్చి లో టెండర్ ప్రతిపాదనలు పంపి ఆర్డర్ కాపీ ఇప్పించాల్సిన అధికారులు ఇంతవరకు ఆర్డర్ కాపీ తెప్పించకపోవడం వల్ల పెరిగిన జీతాలు కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. డిసెంబరు 31వ తేదీ నుండి ఐదు రోజులపాటు విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.ఆదిలక్ష్మి, ఎన్.రాయలమ్మ, ఎస్.జైపాల్, పి.లింగమ్మ, ఎన్.కుమారి, వి.రోశమ్మ, పి.మార్తమ్మ, వి.ఆవాజ్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న పంచాయతీ కార్మికులు

చలో విజయవాడను జయప్రదం చేయండి :ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - మంగళగిరి

ఈనెల 6వ తేదీన జరిగే చలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. మంగళగిరిలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళగిరి టిప్పర్ల బజార్లో గురువారం చలో విజయవాడ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ సమీర్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ సెప్టెంబర్ ఆరో తేదీన చలో విజయవాడ సందర్భంగా మహా ధర్నా జరుగుతుందని, ధర్నాలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. యూనివర్శిటీలలో అధ్యాపక పోస్టులు, ఖాళీ విసి పోస్టులు భర్తీ చేయాలి.అర్హులైనవారందరికి తల్లికి వందనం పథకం రూ.15 వేలు అందించాలి అని డిమాండ్ చేశారు. విద్యార్థులందరికి ఉచిత బస్ పాస్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మంగళగిరి కార్యదర్శి మున్నా, కమిటీ సభ్యులు నరేష్,సురేష్, భాష, బిలాల్ తదితర విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టర్ను ఆవిష్కరించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

రెండోరోజు కొనసాగిన క్రీడాపోటీలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల రాష్ట్ర స్థాయి 4వ స్పోర్ట్స్ మీట్ 2025 పోటీలు రెండవ రోజు ఘనంగా జరిగాయి. క్రీడాకారులు అన్ని క్రీడలలో ఉత్సాహం ప్రదర్శిస్తూ, కేరింతలతో, ఉరకలతో క్రీడా కౌశల్యాన్ని ప్రదర్శిస్తున్నారు. రాష్ట్రం నుంచి 28 ఏకలవ్య పాఠశాలల విద్యార్థులు అన్ని క్రీడల్లో పాల్గొంటూ అందరిని వారి క్రీడా ప్రతిభతో ఆశ్చర్యపరుస్తున్నారు. విభాగాల వారీగా స్విమ్మింగ్ నందు కొటికపెంట, రంపచోడవరం, వై రామవరం విద్యార్థులు. రెస్లింగ్ 50కేజీల విభాగం నందు డోర్నాల, జికె వీధి, అడ్డతీగల, పెదబయలు విద్యార్థులు. 53కేజీల విభాగంలో ఓజిలి, వై.రామవరం, పెదబయలు, బుట్టయ్య గూడెం విద్యార్థులు. ఖోఖోలో భామిని, మారేడుమిల్లి విద్యార్థులు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి ప్రసాద్, అసిస్టెంట్ కార్యదర్శి హరి, ఈఎం ఆర్ యస్ కన్సల్టెంట్స్ కృష్ణారావు, రంగారావు, క్రీడాధికారి శ్యామసుందర్రావు, గురుకులం అధికారులు 28 ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపల్స్ , పరిశీలించారు. గురుకులం వ్యాయామ అధ్యాపకులు, ఏకలవ్య పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, గురుకులం సిబ్బంది తమ కేటాయించిన విధులు నిర్వహిస్తున్నారు. నేటితో పోటీలు ముగియనున్నాయి.

పాలపర్రు పాఠశాలలో ఉపాధ్యాయులకు గ్రీటింగ్ కార్డు అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాశక్తి-పెదనందిపాడు

భారతీయ విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో పెదనందిపాడు, కాకుమాను మండలాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. వివిధ స్కూల్స్, కాలేజీలు ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు గ్రీటింగ్ కార్డు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు అనిల్ కుమార్, అభిలాష్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎన్ని వృత్తులు ఉన్న వారి అందరినీ తయారు చేసే వృత్తి ఉపాధ్యాయ వృత్తి. అందుకే ఆ వృత్తి అంటే మాకు ఎంతో గౌరవం అనే నినాదంతో ఉన్న గ్రీటింగ్ కార్డును ఉపాధ్యాయులకు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలుపటం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన జాతీయ విద్యా విధానం 2020 వల్ల భవిష్యత్తులో ఉపాధ్యాయులు ఉండే వాళ్ళని చరిత్రలో చెప్పుకునే రోజులు రాబోతున్నాయని విమర్శించారు. ఎన్ఈపిని వ్యతిరేకిస్తేనే భవిష్యత్తులో ఉపాధ్యాయ వృత్తి ఉంటుందని లేకపోతే కనుమరుగైపోయే ప్రమాదం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రదీప్, శ్యామ్, భాగ్యరాజు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ పులి శ్రీనివాసులు

మౌలిక వసతుల కల్పనకు కృషి

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు నగరాన్ని జాతీయ స్థాయిలో ఉత్తమంగా నిలిపేందుకు ప్రజలకు తగిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. నగరంలో యునిడో సహకారంతో జరుగుతున్న పారిశుధ్య పనులను, సోలార్ ఫ్లోటింగ్ ప్లాంట్‌ని పరిశీలించడానికి గురువారం గుంటూరు వచ్చిన యునిడో ఇంటర్నేషనల్ ఎవాల్యులేటర్ రోలాండ్ వాంగ్, నేషనల్ ఎవాల్యులేటర్ డాక్టర్ శ్రీనివాస్‌ప్రాఫ్, సీనియర్ టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ నందపాల్ సింగ్, నేషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ దీపికా శ్రీపాద్ లేలేతో కమిషనర్ ఛాంబర్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాలుష్యరహిత నగరంగా గుంటూరును తీర్చిదిద్దుకోవటంలో యునిడో గ్లోబల్ ఎన్విరాన్మెంట్ ఫండ్ (జిఈఎఫ్) ద్వారా సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. ఇప్పటికే సంగంజాగర్లమూడి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో ఫ్లోటింగ్ సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు, ఈ-ఆటోలకు నిధులు అందించారని తెలిపారు. యునిడో సహకారం వలన రానున్న కాలంలో గుంటూరు నగరం స్వచ్ఛ నగరంగా, కాలుష్యరహిత నగరంగా అభివృద్ధి చేసుకో వడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. నల్లపాడు చెరువు అభివృద్ధిలో భాగంగా అందులో ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తున్నామన్నారు. త్వరలో సిఅండ్‌డి ట్రీట్మెంట్ ప్లాంట్, బయో సిఎన్జీ ప్లాంట్, మాంస వ్యర్థాల ప్రాసెస్ యూనిట్, స్లాటర్ హౌస్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమావేశంలో జిఎంసి ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ స్పెషలిస్ట్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

పేపర్ బాయ్స్‌ను సన్మానిస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

పేపర్ బాయ్‌లకు సన్మానం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

వాసవీ క్లబ్స్ 2025 సెప్టెంబర్ వారోత్సవాలలో భాగంగా 4వరోజు గురువారం న్యూస్ పేపర్‌బాయ్ సేవలను గుర్తించి వారికి ప్రోత్సాహకం కింద సన్మాన కార్యక్రమాన్ని జిల్లా వి.204 ఏ.వాసవి క్లబ్ (768) చిలకలూరిపేట తరపున పట్టణంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించారు. న్యూస్‌పేపర్‌బాయ్స్ తాతారాజేష్, పి.గణేశ్‌ను సన్మానించారు. ముఖ్యఅతిథిగా పట్టణంలోని ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ సురేష్‌కుమార్ పాల్గొని ప్రసంగిస్తూ నలువైపుల నుంచి వార్తలను సేకరించడమే కాకుండా ప్రచురించిన తర్వాత ఆ పేపర్లను ప్రజలకు చేర వేసేందుకు వీరు చేస్తున్న కృషి అభినందనీయతమన్నారు. వాసవీక్లబ్ అధ్యక్షులు అయితా వెంకటప్రసాద్, క్లబ్ కోశాధి కారి. శనగపల్లి వెంకటేశ్వరరావు, ఇంటర్‌నేషనల్ డైరెక్టర్ కొలిశెట్టి శివసుబ్రహ్మణ్యం, క్లబ్‌సభ్యులు చేవూరి కృష్ణమూర్తి, శిఖా కొల్లిరామారావు, ఆలపాటి కాలేషా, పొట్టిసుబ్బారావు పాల్గొన్నారు.

భోజనం వడ్డిస్తున్న టిడిపి నేత యెనుమల కేశవరెడ్డి

ఉత్సావాల్లో అన్నదానం

ప్రజాశక్తి - మాచర్ల

అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు యెనుముల కేశవరెడ్డి అన్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గురువారం గణేష్ మండపాల ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో పట్టణ, మండల పరిధిలోని అనేక వినాయక విగ్రహాల వద్ద పూజల అనంతరం అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. తెలుగుదేశం పార్టీ నాయకులు యెనుముల కేశవరెడ్డి పాల్గొని అన్నదానం చేశారు. ప్రతి ఏడాది కేశవరెడ్డి అనేక విగ్రహాల ఏర్పాటుకు, అన్నదాన కార్యక్రమాలకు లక్షల రూపాయలు విరాళంగా ఇస్తుంటారు. పూజల అనంతరం వినాయక విగ్రహాలు నిమర్జనాలకు తరలి వెళ్లాయి. విగ్రహాల ఊరేగింపుతో పట్టణంలో సందడి ఏర్పడింది. కార్యక్రమంలో గురవారెడ్డి, కమిటీ నిర్వాహకులు ఓరుగంటి పురుషోత్తం, బత్తిన పాటివాసవి దత్, నాగరాజు, చంద్ర పట్ల సాయి, వేములభార్గవ్, ఓరుగంటి సతీష్‌కుమార్, లక్ష్మణ్, డాక్టర్ విడేల హరీష్, అమ్మవారి దేవాలయ అధ్యక్షులు భవనాసి వెంకటేశ్వర్లు, పందిరి బాల గురవయ్య పాల్గొన్నారు.

పఠన శక్తిని పెంపొందించుకోండి

ప్రజాశక్తి - పెదకూరపాడు

ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదివే అలవాటు చేసుకోవాలని పెదకూరపాడు గ్రంథాలయ అధికారి ఎండి ఆలీ కోరారు. గురువారం ఆయన గ్రంథాలయ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేసిన వాణి రిటైర్డ్ అయ్యారు. ఆయన మాట్లాడుతూ పఠన శక్తిని పెంపొందించుకోవాలన్నారు. గ్రంథాలయాల్లో సామాజిక, సాహిత్య, అభ్యుదయ, రాజ్యాంగ సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి - మాచర్ల

33/11కెవి శుద్ధ గుంతల సబ్ స్టేషన్ నుంచి వస్తున్న 11కెవి శుద్ధ గుంతల ఫీడర్‌లో రెక్టిఫికేషన్ పనులు నిమిత్తం శుక్రవారం మాచర్ల పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ ఏఈ కోటేశ్వరరావు తెలిపారు. శుద్ధ గుంతల, పిడబ్ల్యూడీ కాలనీ ఏరియాలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, ప్రజలు సహకరించాలని కోరారు.

భారీగానే విద్యుత్ బిల్లులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కూటమి ప్రభుత్వం హయాంలో విద్యుత్ అదనపు చార్జీల భారం తగ్గుతాయని ఆశించామని కానీ ఈసంవత్సరం జులై అదనపు వాడకపు చార్జీలు ఆగస్టు బిల్లులో వసూలు చేస్తోందని పట్టణ విద్యుత్ వినియోగదారులంటున్నారు. కూలి చేసుకునే విద్యుత్ వినియోగదారుల బిల్లుల్లో సహజ వాడకం రూ.408లుగా వచ్చాయని అదనంగా ఫిక్స్‌డ్ చార్జీల కింద రూ.30లు కస్టమర్ చార్జీలు రూ.45లు ఎలక్ట్రిసిటీ డ్యూటీ రూ.7.38 పైసలు ఇంట్రెస్ట్ ఆన్‌ఈడి 60 పైసలు, సర్చార్జీలు రూ.25లు, ఎఫ్‌పిపిసిఎ. చార్జీలు 23వ సంవత్సరం జనవరికి గాను రూ.40.71 పైసలు ఎనిమిదో నెల 23వ సంవత్సరానికి రూ.46.65 పైసలు ఈ సంవత్సరం జూలైకి రూ.52లుగా విధించారని వాపోయారు. వెరసి రూ.247 అదనపు చార్జీలు వేశారని అన్నారు. ఆ బిల్లుకు వాస్తవ వాడకపు యూనిట్ల రేటు రూ.408 కలపి మొత్తం రూ.655 ఆగస్టు బిల్లు సెప్టెంబర్‌లో వచ్చిం దన్నారు. రోజువారి పనులు సక్రమంగా లేకపోవడంతో కరెంటు బిల్లుల చెల్లింపు భారమవుతుం దంటున్నారు. ఇప్పటికైనా అదనపు చార్జీలు, సర్‌చార్జీలు, ఇతర చార్జీలను వెంటనే తగ్గించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

MIN/ENERGY CHRGS	408.00
TOD Charges	0.00
FIXED CHARGES	30.00
CUSTOMER CHARGES	45.00
ELECTRICITY DUTY	7.38
INTEREST ON ED	0.06
SURCHARGE	25.00
GRID CHARGES	0.00
SHORT FALL/PMSG	0.00
OTHER CHARGES	0.00
ADJUSTMENTS	0.00
FPPCA Charges (01/23)	40.71
FPPCA Charges (08/23)	46.65
FPPCA Charges (07/25)	52.00
Loss/Gain (+ / -)	0.20
GOVT SUBSIDY	0.00
BILL AMT	655.00
ARREARS	696.00
TOTAL DUE	1351.00
AGL Demand	0.00
ACD Amount	0.00
DueDate/Arr.Pending	DISCONNECT
DISCONNECTION DATE	IMMEDIATELY
LAST PAID :808.00 on 09-07-25	
SD Available	600.00
Make Digitalpayment using Web/Mobileapp	

మున్సిపాలిటీకి ఆగ్రోస్ పరికరాలివ్వండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం తాడేపల్లిలోని ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్‌కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలపాటి సుబ్బనాయుడును కలిశారు. నరసరావుపేట మున్సిపాలిటీలోని పార్కులు, డివైడర్ల సమర్థవంతమైన నిర్వహణ కోసం అవసరమైన పరికరాలను మంజూరు చేయాలని కోరారు. నరసరావుపేట మున్సిపాలిటీలో 6 పార్కులు, 5 కిలోమీటర్ల పొడవున డివైడర్లు ఉన్నాయని సరిపడా పరికరాలు లేక నిర్వహణలో సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. మున్సిపాలిటీకి 15 గడ్డికట్టర్లు, 15చెట్ల కోతయంత్రాలు, 5 ఆగరింగ్ యంత్రాలు, మొక్కల కత్తెరలు అవసరమన్నారు. నరసరావుపేట మున్సి పాలిటీలో పార్కులు డివైడర్ల సౌందర్యీకరణ, నిర్వహణ కోసం ఏపీ ఆగ్రోస్ సహకరించాలన్నారు. దీనిపై సానుకూలంగా పరిశీలిస్తామని త్వరలో అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

వ్యక్తిగత బీమా చేసుకోండి

ప్రజాశక్తి-ముప్పాళ

ప్రతి ఒక్కరు వ్యక్తిగత బీమా చేసుకుని భవిష్యత్తులో వారి కుటుంబానికి చేయూత నివ్వాలని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముంబాయి కార్పొరేట్ కార్యాలయ డిప్యూటీ జనరల్ మేనేజర్ వై.శ్యామలాదేవి అన్నారు. మండలంలోని చాగంటివారిపాలెం గ్రామంలోని జగన్నాథస్వామి దేవాలయ ప్రాంగణం వద్ద గురువారం ముప్పాళ్ల సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన జన సురక్ష సాట్యురేషన్ క్యాంపులో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తక్కువ ప్రీమియంతో కూడిన పిఎంజెజెబివై రూ.436లు, పిఎంఎస్బీవై రూ.20ల వార్షిక ప్రీమియంతో బీమాలు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కడప ప్రాంతీయ కార్యాలయ హెడ్ ఈ.వెంకటేశ్వరరావు, చీఫ్ మేనేజర్ బి.కె.ప్రసాద్, మండల తహశీల్దార్ కె.నగేశ్, ఎంపిడివో పి.రత్నం, ఎపిఎమ్ బాలస్వామి, ముప్పాళ్ల సెంట్రల్ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ ఈ.శోభరాజు,అసిస్టెంట్ మేనేజర్ టి.కొండలరావు, ఫీల్డ్ ఆఫీసర్ యం.వెంకట గణేశ్, హెడ్‌క్యాషియర్ పి.జాన్ సైదా,గోల్డ్ అప్రైజర్ టి.ఆంజనేయులు,సెంట్రల్ బ్యాంకు

ఎస్సీ,ఎస్టీలకు బ్యాంకు రుణాలివ్వాలని వినతి

ప్రజాశక్తి - మాచర్ల

ఎస్సీ ఎస్టీలకు బ్యాంకు రుణాలు ఇవ్వటం లేదని బహుజన రైతుకూలీ మహిళా సంఘం నాయకురాలు రాయపాటి జయమ్మ శుక్రవారం మున్సిపల్ కమిషనర్ వేణుబాబుకు వినతిపత్రాన్ని అందించారు. ఆర్థికంగా, సామాజికంగా ఎస్సీ,ఎస్టీ మహిళలు ఎదగటానికి కేంద్ర ప్రభుత్వం పంపిస్తున్న నిధులను బ్యాంకు మేనేజర్లు ఇవ్వటం లేదని, యూనియన్ బ్యాంకు, ఎస్‌బిఐ, గోదావరి చైతన్య బ్యాంక్, కెనరా బ్యాంక్ మేనేజర్లు సరైన సమాదానం ఇవ్వటం లేదని కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళారు. నిరుపేద మహిళలకు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుని జీవించటానికి రూ.లక్ష నుంచి 5 లక్షల వరకు ముద్ర పథకం, పిఎం ఈజిబి లోన్లు ఇవ్వాల్సి వుండగా ఇవ్వటం లేదన్నారు. ఈ విషయంపై పల్నాడు

కలెక్టర్ బ్యాంకు మేనేజర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించామని నాయకుడు జెట్టిపాలెం వెంకటేష్ జాంబవరాజు తెలిపారు. పల్నాడు జిల్లా నాయకులు రాయ పాటి ప్రసాద్, పద్మ కుమారి, దాసరి అంజమ్మ, శ్రీరామ్ చెన్నమ్మ, వజ్రగిరి గంగమ్మ, జగన్నాథం అంజలి, వీరమ్మ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమాజ పురోగతికి పునాది

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అని, సమాజ పురోగతికి పునాది వంటి వారని మాచర్ల రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తుమ్మల సత్యప్రసాద్ అన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మాచర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ ఆన్స్ తెలుగు మీడియం ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులకు నేషనల్ బిల్డర్ అవార్డుల బహూకరించారు. ఉపాధ్యాయులు వీర్నాల కొండలు, షేక్ అలీంబి, ముళ్ళపూడి వెంకట సుబ్బారావు, అందుగుల రాజీవ్ రత్నకుమారికి నేషనల్ బిల్డర్ అవార్డులు అందించి, సన్మానిం చారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తుమ్మల సత్యప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు జ్ఞానాన్ని అందించడమే కాకుండా, విద్యార్థులకు విలువలు, నైతికతను నేర్పించి, వారిని ఉత్తమ పౌరులుగా, నాయకులుగా మలచడంలో, సామాజిక సామరస్యాన్ని పెంపొందించడంలోనూ వారిపాత్ర ఎంతో కీలకమన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి ఆలేటి కోటేశ్వరరావు, రోటరీ క్లబ్ కోశాధికారి యనమదల వెంకట్రా మయ్య, ప్రోగ్రాం కన్వీనర్ జేవీకెఎస్ ప్రసాద్ సభ్యులు డాక్టర్ రామకోటయ్య, నాగూర్ వలి, సిద్ధంరాజు, రామ్మూర్తి, శంకర్, సత్యనారా యణ, ఎస్. నరసింహారావు, చెరుకూరి నరసింహారావు, నాగార్జున రెడ్డి, పంతంగి నరసింహారావు, పి.రామారావు పాల్గొన్నారు.

రైతు ద్రోహి జగన్ : ఎమ్మెల్యే పుల్లారావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

తన పాలనలో రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని దేశంలో రెండోస్థానంలో నిలిపిన జగన్ నేడు కూటమి ప్రభుత్వం రైతు లకు అన్యాయం చేస్తోందని చెబుతుంటే నేలతల్లి సిగ్గుతో తల దించుకుంటోందని శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. రైతు భరోసా కేంద్రాలను రైతు బాధిత కేంద్రాలుగా మార్చి.. చిన్నచిన్న అవసరాలకు కూడా రైతుల్ని యాచించే స్థితికి తీసుకొచ్చిన రైతు ద్రోహి జగన్ అన్నారు. న్యాయంగా రైతులకు దక్కాల్సిన విత్తనాలు.. ఎరువులు.. యంత్ర పరికరాలు.. టార్పాలిన్లను కూడా వైసీపీనేతలు దారిమళ్లించి సొమ్ము చేసుకున్నారన్నారు. ధరల స్థిరీకరణ నిధి పేరుతో రైతు ల్ని వంచించింది జగన్ కాదా? రీసర్వే పేరుతో రైతులకు భూ సమస్యలు తీసుకొచ్చింది జగన్ కాదా? వైసీపీ ప్రభుత్వం సకాలంలో రైతులకు ఎరువులు అందించిందన్న జగన్ మాటలు పచ్చి అబద్ధాలన్నారు. ఆనాడు కట్ట యూరియా కోసం ఆర్బీకేల వద్ద పడిగాపులు పడ్డారు. ధాన్యం కొనుగోళ్లలో రైతుల్ని మోస గించి, ఆఖరికి వారికి చెల్లించాల్సిన డబ్బులు బకాయి పెడితే, కూటమి ప్రభుత్వం వచ్చాక రూ. 1674కోట్లు రైతులకు జమ చేసింది వాస్తవం కాదా? కరువు మండలాల ప్రకటనలో కేంద్రాన్ని తప్పుదోవ పట్టించి రైతుల్ని మోసం చేసిన ఘనత వైసిపిదేనన్నారు. రైతులకు చేసిన మోసం ఆకాశమంత.. ఐదేళ్లల్లో వారికి చేసిన సాయం మాత్రం గుప్పెడంత అన్నారు. నిత్యం తనఅవినీతి మీడియాలో, పేటీఎమ్ బందంతో ప్రజా ప్రభుత్వంపై విషం చిమ్మకపోతే జగన్‌కు మంచినీళ్లు కూడా మింగుడుపడవన్నారు.

జిఎస్‌టి తొలగింపు అభినందనీయం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఎల్‌ఐసి పాలసీ టరం, హెల్త్ పాలసీలపై ఇప్పటి దాకా విధిస్తున్న జిఎస్టీని పుర్తిగా తీసివేయడం అభినందనీయమే కానీ ఎండోమెంట్ పాలసీ పై స్పష్టత రాలేదని ఎల్‌ఐసి ఏఐఓ (సీఐటియు అనుబంధ సంస్థ) మచిలీపట్నం డివిజన్ జాయింట్ సెక్రటరీ గ్రంధి వీరయ్య, చిలకలూరిపేట బ్రాంచ్ ప్రెసిడెంట్ చేవూరు కృష్ణమూర్తి, సెక్రటరీ ఎస్.వి.బ్రహ్మం, కోశాధికారి నల్లపునేని సాంబశివరావు, సీనియర్ ఏజెంట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. టరం, హెల్త్ పాలసీలపై జిఎస్టి రద్దు చేయాలని గతంలో ఎల్‌ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా పార్లమెంటు, ఐఆర్‌డిఏ ముందు, దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని బ్రాంచీలు ముందు అన్ని డివిజన్ కార్యాలయం ముందు ధర్నాను చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా పార్లమెంట్ సభ్యులందరికి ఇచ్చిన విజ్ఞాపనలతో పార్లమెంట్లో సీనియర్ పార్లమెంటేరియన్ సీతారామ్ ఏచ్చూరు పార్లమెంట్లో చేసిన ప్రసంగానికి వామ పక్షాలు కాంగ్రెస్ సపోర్టుతో జిఎస్టిని 18పర్సెంట్ నుండి తగ్గించటం ఎల్‌ఐసిఏఓఐ, ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (సిఐటియు అనుబంధ సంస్థ) పోరాట ఫలితంగా ఈ జిఎస్‌టిని తీసివేశారన్నారు.

లింగవివక్ష తొలగాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు

లింగ వివక్ష తొలగాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ షేక్ పెద్ద ఇమాంబి కోరారు. గురువారం పెదకూరపాడులోని నాలుగో అంగన్వాడి సెంటర్లో లింగ వివక్షతపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ బాలికలు ఉన్నత విద్య నేర్చుకుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. వారి పట్ల వివక్ష ఉండరాదన్నారు. స్త్రీ, పురుషులిద్దరూ సమానమే అన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఆశా కార్యకర్తలు షేక్ ఖైరున్, షేక్‌నజీరున్, జయలక్ష్మి, అంగన్వాడి టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

నగదును అందజేస్తున్న సంస్థ సభ్యులు

విద్యార్థినికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఇంటర్మీడియట్ పూర్తి చేసిన మానస అనే విద్యార్థినికి ఆర్థిక సాయం అందింది. స్థానిక స్వచ్ఛంద సంస్థ ఆర్‌ఆర్ హెచ్‌డి ఎస్.ఆధ్వర్యంలో గురువారం స్థానిక పండరీ పురంలో జరిగిన కార్యక్రమంలో అమెరికాకు చెందిన ఎన్నారై ఎం.సుదేవ్ తరపున ఆ విద్యార్థినికి రూ. 10వేలు నగదును అందజేశారు. మానస తండ్రి ఎం.రమేష్ ఈ మొత్తాన్ని అందుకున్నారు. ఆర్‌ఆర్‌హెచ్‌డిఎస్ సంస్థ సీఈవో పులిపాటి కెనడి మాట్లాడుతూ తమ సంస్థ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను వివరించారు. చిలకలూరిపేట ఐడీఎఫ్‌సీ బ్యాంకు మేనేజర్ ఈ.మహేష్, అసిస్టెంట్ మేనేజర్ గోపీకృష్ణ, వి. శంకర్రావు, వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న జనసేన నాయకులు

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పట్టణంలో బుధవారం టిడిపి కార్యకర్త గోపి అనారోగ్య కారణాలతో మృతి చెందారు. కొద్దిరోజుల కిందటే గోపితల్లి మృతి చెందడంతో మూడు రోజుల కిందటే ఆమె కార్యక్రమం పూర్తిచేసుకున్నారు. 15 రోజుల నుండి తల్లి మరణించడంతో మనస్థాపం చెంది అనారోగ్యంతో బుధవారం గోపి మృతి చెందాడు. సోషల్ మీడియా ద్వారా సమాచారం తెలుసుకున్న ఆర్యవైశ్య నాయకుడు కట్టమూరి సతీష్‌బాబు సహాయ సహకారాలతో మాచర్ల నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు ఆధ్వర్యంలో మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10వేల నగదును మరణించిన వ్యక్తి సోదరునికి అందజేశారు. కార్యక్రమంలో షేక్ అబ్దుల్ షరీఫ్, బార్లపూడి మల్లికార్జునరావు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అధ్వానంగా డొంక రోడ్లు

ఇబ్బందులు పడుతున్న కార్మికులు - ముందుకు కదలని వ్యవసాయ పనులు

నడుచుకుంటూ వెళ్తున్న కూలీలు, చెట్లతో మూసుకుపోయిన మార్గం, దారిపై నిలిపిన వాహనాలు (ఇన్‌సెట్)

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

నియోజకవర్గంలో రైతులు, కార్మికులు పొలాలకు వెళ్లే డొంకరోడ్లు అధ్వానంగా మారడంలో అనేక ఇబ్బందులు పడుతున్నారు. కనీసం నడవడానికి సైతం ఈ రోడ్లు సరిగా లేవని వాపోతున్నారు. వివరాలిలా ఉన్నాయి. ఖరీఫ్ కాలం రైతులు ఎక్కువగా పంట వేసుకోవడానికి, వేసిన పంటలు చూసుకోవడానికి లేదా పంటకి సంబంధించి కలుపు తీయించడానికి, కూలీలను బలం మందు చిమ్మడానికి, బలం కట్టలను పంట చేనుకు చేరవేయడానికి ఇలా ఎక్కువ శాతం వ్యవసాయ భూమి పంట చెల్లలో గడుపుతారు. రైతులు విషయానికి వస్తే రైతులు వారి పంట పొలాలకు వెళ్ళే డొంక రోడ్లు అధ్వానంగా ఉండటంతో అనేక రకాలుగా నష్టపోతున్నారు. విత్తనం వేయాలన్నా డొంక రోడ్డు మార్గాన్నే వెళ్ళాలి. ఉదయాన్నే పొలానికి వెళ్ళాలంటే ద్విచక్ర వాహనం వెళ్లినంత వరకు వెళ్తుంది రోడ్డు బాగోనీ చోట బండి అక్కడే పెట్టి వారి పొలం వరకు నడుచుకోవాలి తద్వారా రైతులకు కూలీల సమయ భావం అవడం చేత రైతు ఒక రోజు పట్టే పని రెండు లేదా మూడు రోజులు చేయించుకోవాల్సి వస్తుంది అని రైతు వాపోతున్నారు.అదే విధంగా బలం కట్టలు చిమ్మలి అన్న పురుగు మందు కొట్టాలి అన్నా రైతులకు కూలి భారం ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తుంది. ఇది రైతులు ఎప్పటి నుంచో అనుభవిస్తున్నారు. ప్రత్తిపాడు మండలంలో దాదాపు అన్ని గ్రామాల డొంక రోడ్లు అధ్వానంగా నే ఉన్నాయి ప్రభుత్వాలు వస్తున్నాయి పోతున్నాయి కానీ డొంక రోడ్లు పట్టించుకునే నాథుడు లేదని రైతులు తెలుపుతున్నారు. మార్కెట్ యార్డు ప్రత్తిపాడు పరిధిలోనే ఉన్నపటికీ నిధులు ఉన్న పట్టించుకోవడం లేదని డొంక రోడ్లు అధ్వానంగా ఉండటం చేత పంట వేసే ముందు పంట అయిపోయాక చేతికి వచ్చిన పంట తీసుకెళ్లాలన్న మరింత ఆర్థిక ఇబ్బంది ఎక్కువ అవుతుంది. ఇప్పటికైనా మార్కెట్ యార్డు నిధులు చేత డొంక రోడ్లు ఆధునికీకరణ చేసి రైతులకు వ్యవసాయం సులభతరం చేయాలని తెలుపుతున్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ ఫిరంగిపురం మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - ఫిరంగిపురం

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) మండల కమిటీ సమావేశం స్థానిక మార్నింగ్ స్టార్ కాలేజీలో గురువారం నిర్వహించారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై జిల్లా అధ్యక్షప్రులు పవన్‌కుమార్ మాట్లాడారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా సంజయ్, అధ్యక్షులుగా మనోహర్, సహాయ కార్యదర్శిగా డానియేల్, ఉపాధ్యక్షులుగా వంశీ ఎన్నికయ్యారు.

తాగునీటి కష్టాలను తీర్చండి

ప్రజాశక్తి - పెదకాకాని

స్థానిక ప్రజల తాగునీటి కష్టాలను తీర్చాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి కోరారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు త్రాగునీటి చెరువు పక్కనే ఉన్న మురుగునీటి కుంటకు మధ్య కట్ట తెగిపోవటంతో కలుషితమైందన్నారు. ఇన్నిరోజులు గడుస్తున్నా ఆ నీటిని తోడి వేయలేదని మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి గురువారం పెదకాకాని పంచాయితీ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాగోలు శ్రీనివాసరావు, కళష్ణారెడ్డి, చందు, వీరాంజనే యులు, నాగేశ్వరరావు, అంకమ్మరావు, బ్రహ్మం పాల్గొన్నారు

ఉపాధ్యాయులకు గ్రీటింగ్ కార్డ్స్ ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యార్థులు

ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాశక్తి - కొల్లిపర

సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ లోకానికి వన్నెతెచ్చారని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఉపాధ్యా యులు మున్ముందుకు సాగాలని ఎంఈఓ 2 ఝాన్సీలత అన్నారు. గురువారం కొల్లిపర మండలం మున్నంగిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ ముందస్తు వేడుకల్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాము వ్రాసిన ఉపాధ్యాయ దినోత్సవ గ్రీటింగ్ కార్డులను ప్రదర్శించారు టీచర్లకు వాటిని అందజేశారు విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే అంశాలను నేర్చుకుని అమలు చేయడం ద్వారా వారికి నిజమైన శు భాకాంక్షలు చెప్పినట్లు అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం.ధనలక్ష్మి ఉపాధ్యాయులు రాము శ్రీలక్ష్మి వెంకాయమ్మ నాగూర్‌బి పాల్గొన్నారు.

నాలుగు కోట్లతో వాటర్ ప్లాంట్ నిర్మాణం

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు జలజీవన్ మిషన్ నిధులు నాలుగు కోట్ల 7 లక్షల రూపాయలతో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేయనున్నట్లు సర్పంచ్ బాణావతి ఖుషి బాయ్ తెలిపారు.

ఎస్‌ఆర్‌ఎంలో ఘనంగా గురుపూజోత్సవాలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

హెచ్.పీ తివారి పురస్కారాన్ని అందుకుంటున్న డాక్టర్ అనిర్బన్ ఘోష్

ఏపీ ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో గురువారం సాయంత్రం గురు పూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సెంటర్ (హైదరాబాద్) ప్రొఫెసర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎంతో గౌరవ ప్రదమైన వఅత్తిలో కొనసాగుతున్న గురువులందరూ దేశభక్తి, ఆలోచనాత్మక పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. యూనివర్సిటీ పో-వైస్ ఛాన్సలర్ ఆచార్య సిహెచ్ సతీష్ కుమార్, ఎస్‌ఆర్‌ఎం విద్యానం స్థల రీసెర్స్ (గ్రూప్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆచార్య డి నారాయణరావు మాట్లాడారు.

10 మందికి అవుట్ స్టాండింగ్ ఫ్యాకల్టీ అవార్డులు

ఈ సందర్భంగా యూనివర్సిటీ యాజమాన్యం బోధనలో రాణిస్తున్న 10 మంది ప్రొఫెసర్లకు అవుట్ స్టాండింగ్ ఫ్యాకల్టీ ఆవార్డులను ప్రకటించింది. వీరందరికీ ఆవార్డు కింద రూ.50 వేల నగదు పారితోషికం, ప్రశంసా పత్రం, జ్ఞాపికలను ప్రదానం చేశారు. అనంతరం ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న మరో 22 మంది అధ్యాపకులను వేదికపైకి ఆహ్వానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థులు స్వయంగా ఎంపిక చేసిన మరో 9 మంది ప్రొఫెసర్లకు పాపులర్ బెస్ట్ ఫ్యాకల్టీ పురస్కారాలను అందజేసి గౌరవించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్, హెచ్ ఆర్ డైరెక్టర్ సామల ఐజక్, శివరంగన్, రేవతీ బాలక్రిష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఇబ్రహీం

ప్రజాశక్తి - మంగళగిరి

ఇబ్రహీంను అభినందిస్తున్న టిడిపి నాయకులు

ఏపీ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా మంగళగిరికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ ఇబ్రహీం నియమితులయ్యారు. ప్రభుత్వం బుధవారం ప్రకటించిన వివిధ నామినేటెడ్ పదవులలో ఇబ్రహీం డైరెక్టర్‌గా స్థానం సంపాదించారు. ఇబ్రహీం టీడీపీ ఆవిర్భావం నుంచి పట్టణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు వివిధ పార్టీ పదవులు నిర్వహించి, పార్టీలో మంచి గుర్తింపు పొందారు. ప్రభుత్వం ఇబ్రహీంకు డైరెక్టర్ ప్రకటించడంతో పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లోని గుడ్ విల్ ముస్లిం సంక్షేమ కార్యాలయం గురువారం పార్టీ మైనార్టీ నాయకులు బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి ఆనందోత్సవాలు జరుపుకున్నారు. పలువురు టీడీపీ నాయకులు ఇబ్రహీం ను కలసి శాలువాలతో సత్కరించి బొకేలు అందజేసి అభినందనలు తెలిపారు. మాజీ కౌన్సిలర్లు షేక్ బుజ్జి, దిడ్ల సత్యానందం, టీడీపీ నాయకులు షేక్ రియాజ్, ఎం ప్రసన్న వెంకటేశ్వరరావు, అమీర్, జమ్ముల శ్రీనివాసరావు, కట్టెపోగు రాజీవ్, బుల్లా బంటి, సాగర్, మహమ్మద్ ఆరిఫ్, షరీఫ్, రఫీ, షేక్ అన్వర్ తదితరులు ఇబ్రహీం ను కలిసి అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర మిషన్ డైరెక్టర్ భూలక్ష్మికి పలువురు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - మంగళగిరి

భూలక్ష్మిని అభినందిస్తున్న టిడిపి, బీసీ సెల్ నాయకులు

మంగళగిరి పార్క్ రోడ్డు యాదవపాలెంలో ఇటీవల రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన ఆరుద్ర భూలక్ష్మిని ఆమె కార్యాలయంలో టీడీపీ పట్టణ బీసీ సెల్ ఆధ్వర్యంలో గురువారం టీడీపీ బీసీ నాయకులు కలసి అభినందించారు. రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్, నాయకులు భూలక్ష్మిని శాలువాతో సత్కరించి బోకే అందజేశారు. అనంతరం యాదవ్ మాట్లాడారు. నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలుగా భూలక్ష్మి మహిళలను సమన్వయం చేస్తూ పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో ముందంజలో ఉండి, పార్టీలో మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. మంత్రి నారా లోకేష్ ను ఆదర్శంగా తీసుకొని పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్, గుంటూరు పార్లమెంటు పద్మశాలి సాధికార సమితి కార్యదర్శి జన్నాదుల బాలకఅష్ణ, టీడీపీ బీసీ నాయకులు రుద్రు కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, మురళి, దానబోయిన రామారావు, తన్నీరు కఅష్ణబాబు, ఓడిశా నరేష్, కలవకొల్లు వీర రాఘవులు, కొత్త శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న కార్మికులు

274వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

చట్ట ప్రకారం తమకు రావాల్సిన బకాయిల కోసం ఏ సి సి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 274వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను సీఐటీయూ నాయకులు వి.దుర్గారావు, ఈ.నరసింహారావు, యూనియన్ నాయకులు కె.స్టీవెన్, బి.అంకయ్య, ఎం.ఆశీర్వాదం, సుర్య ప్రకాష్ లు ప్రారంభించారు. దీక్షలలో దేరంగుల రమణమ్మ, దామవరపు సువర్ణకుమారి, వేము రిబ్కా, మొలక శారదా, ఉప్పు కాసమ్మలు కూర్చున్నారు. కార్యక్రమంలో సుభాని, వై.సాంబశివరావు, వైసుబ్బారావు, గురవయ్య, ఇస్మాయిల్, ఎన్.సుబ్బారావు, నాగేశ్వరావు, మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఈడి తిలక్‌బాబు

ఎన్‌ఆర్‌ఐలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాశక్తి - మేడికొండూరు

మేడికొండూరు సమీపంలోని ఎన్‌ఆర్‌ఐ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డి.సంజయ్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.తిలక్‌బాబు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులే ప్రముఖ పాత్ర పోషిస్తారని, మంచి చెడులు చెప్పి బ్రతుకు బండి లాగడానికి కావలసిన జ్ఞానాన్ని బోధిస్తారని తెలియజేశారు. కళాశాల డీన్ అకడమిక్ కోటా శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగి తన రచయిత రచన ద్వారా ఉపన్యాసాల ద్వారా విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చుటడానికి తన జీవితకాలం బాటలు వేశారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవ గుర్తింపుగా మెగా రక్తదానాన్ని శిబిరం నిర్వహించి 104 యూనిట్ల రక్తాన్ని సేకరించి నీడ్స్ బ్లడ్ బ్యాంక్ వారికి అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధిపతులు వైస్ ప్రిన్సిపాల్ శ్రీహరి, రాము, డీన్ రవికాంత్, రాఘవరావు, రెహమాన్, సౌజన్య, కేఎస్ఆర్, భవాని, ఇతర సిబ్బంది, కళాశాల ఏ వో సీతారామయ్య పాల్గొన్నారు.

స్ఫూర్తిదాయకం ఉమేష్ చంద్ర జీవితం

ప్రజాశక్తి - తెనాలి

ఉహేష్ చంద్రకు నివాళులర్పిస్తున్న మంత్రి, ఎమ్మెల్సీ, తదితరులు

పోలీస్ అధికారిగా విధి నిర్వహణలో ప్రాణాల ర్పించిన ఐపీఎస్ అధికారి ఉమేష్ చంద్రను తెలుగు ప్రజలు ఎన్నటికీ మరువ లేరని, పోలీసు శాఖకే ఆయన స్ఫూర్తిదా యకంగా నిలిచారని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. చదలవాడ ఉమేష్ చంద్ర 26వ వర్ధంతి కార్యక్రమం గురువారం తెనాలి చెంచుపేటలో ఘనంగా నిర్వహించారు. మంత్రి మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి మాట్లాడుతూ ప్రజాసేవే పరమా వధిగా ఉమేష్ చంద్ర పనిచేశారని, ధైర్యానికి పర్యాయ పదంగా, అరాచక శక్తులను ఉక్కు పాదంతో అణచివేసారని కొని యాడారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సంజన సింహ, డీఎస్పీ బి.జనార్ధనరావు, చదలవాడ కుటుంబ సభ్యులు భుజంగరావు, క్రాంతి, ఉమామహేశ్వరరావు, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

గుంతకల్లు ఎమ్మెల్యే జయరామ్‌ను సస్పెండ్ చేయాలి

ప్రజాశక్తి- తాడేపల్లి

రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన గుంతకల్లు ఎమ్మెల్యే జయ రామ్ ను వెంటనే ఎమ్మెల్యేగా రాజీనామా చేయించాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా జోక్యం చేసుకోవాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య డిమాండ్ చేశారు. గురువారం ఉండవల్లిలో జయరాం అనుచిత వ్యాఖ్యలపై ఉండవల్లి లోని సుందరయ్య చౌక్ వద్ద రైతు సంఘం రాజధాని డివిజన్ నాయకులు కె.జగదీశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు సంఘ అధ్యక్షులు కఅష్ణయ్య మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం లో రైతులు వ్యతిరేకి స్తున్న సోలార్ కంపెనీకి భూములను కట్టబెట్టడానికి ప్రయత్నిస్తున్న ప్రభుత్వ చర్యలను, నుండి వివరాలు సేకరించడానికి వెళ్లిన రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి పై ఎమ్మెల్యే స్థాయి మరిచి విమర్శలు చేయటం సరేంది కాదని విమర్శించారు. పత్రికల్లో రాయలేని విధంగా బూతు పురాణం అందుకోవటం, ఎమ్మెల్యే స్థాయికి తగిన వ్యక్తి కాదని స్పష్టమవుతుందని చెప్పారు. ఎవరైతే రైతులు పక్షాన ఉంటారో వారి మీద కక్షగట్టి భూములు లాక్కునే విధంగా కంపెనీలకు అనుకూలంగా జయరాం ప్రవర్తించిన తీరుసభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా రాష్ట్రంలో భూముల లాక్కునే విధంగా ప్రభుత్వం వారు ఉండాలని జయరాం చెప్పడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. రైతు సంఘం సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జన్న శివశంకర్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వ విధానాలు ఇలాగే కొనసాగితే రైతులు తమ పంట పొలాల్లో కూలీలుగా మారుతారని హెచ్చరించారు. ప్రశ్నించేవారు ఎవరూ లేకపోతే దౌర్జన్యం చేసే వాడిది రాజ్యం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు సంఘం దాడిని తీవ్రంగా ఖండిస్తుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వీరస్వామి, భాస్కర్, టి.బకిరెడ్డి, వి.వెంకటేశ్వరరావు, ఈ.రామా రావు, మస్తాన్రావు, సనకం కోటేశ్వరరావు, ఆర్.వి.రాఘవయ్య, చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న వి.కృష్ణయ్య

గీతాంజలి హైస్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక రామిరెడ్డి నగర్‌లో అగ్రహారంలోని గీతాంజలి హైస్కూల్‌లో గురువారం ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ముందుగా పాఠశాల డైరెక్టర్ షేక్.హుస్సేన్ మాస్టారు, ప్రిన్సిపాల్ షేక్.శంషాద్‌భాను, ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులతో మమేకమై, వారి ఉన్నత భవిష్యత్‌కు తోడ్పాటు అందించాలని సూచించారు. విద్యార్థులు చిన్న వయసు నుండే లక్ష్యం ఏర్పరుచుకొని ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులను సత్కరించారు. విద్యార్థులు ఆలపించిన గేయాలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ కుమారి, నాగవల్లి, నాగరాజ, రాజగోపాల్ రెడ్డి, శర్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డైరెక్టర్ షేక& హుస్సేన్, ప్రిన్సిపాల్ శంషాద్‌భాను

ఎంటెక్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో జులై లో జరిగిన ఎంటెక్ రెండవ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు పరీక్షల నిర్వహణ అధికారి ఆలపాటి శివప్రసాద్ తెలిపారు. రీవాల్యుయేషన్కు ఈనెల 11వ తేదీలోపు ఒక్కొక్క పేపర్ కు రూ.2070లు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

జెవివి రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - గుంటూరు

విజయనగరంలో సెప్టెంబర్ 13, 14 తేదీల్లో జరిగే జన విజ్ఞాన వేదిక రాష్ట్ర 18వ మహాసభలను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు కోరారు. మహాసభల పోస్టర్‌ను గురువారం బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో ఆవిష్కరించారు. 1988 ఫిబ్రవరి 28న సైన్స్‌దినోత్సం నాడు ప్రారంభించబడి, ప్రజల్లో శాస్త్రీయ ధృక్పదం పెంపొందించటానికి జెవివి కృషి చేస్తుందన్నారు. అక్షరాస్యతా ఉద్యమం, సారా వ్యతిరేక ఉద్యమం నిర్వహించిందని, మూఢనమ్మకాల నిరోధక చట్టం కోసం పోరాడుతుందని చెప్పారు. పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.జాన్‌బాబు, బి.ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ ఎ.సాయిప్రసాద్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు యు.రాజశేఖర్‌రావు, జి.వెంకటరావు, టి.ఆర్.రమేష్, ఎండి.సుభాని, శ్రీనివాసరావు, హనుమంతరాజు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్న కె.ఎస్. లక్ష్మణరావు, జెవివి, యుటిఎఫ్ నాయకులు

ఎన్‌ఐఆర్‌ఎఫ్‌లో విజ్ఞాన్స్ యూనివర్సిటీకి 70వ ర్యాంకు

ప్రజాశక్తి- గుంటూరు

కేంద్ర మానవ వనరుల అభివఅద్ధి శాఖ(ఎంహెచ్ఆర్‌డీ) గురువారం విడుదల చేసిన 2025వ సంవత్సరం ఉన్నతస్థాయి విద్యాసంస్థల ఎన్‌ఐఆర్‌ఎఫ్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్) ర్యాంకులలో విజ్ఞాన్స్ యూనివర్సిటీకు జాతీయస్థాయిలో 70వ ర్యాంకు లభించిందని యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో విజ్ఞాన్ యూనివర్సిటీకి 70వ ర్యాంకు వచ్చిందన్నారు. అదే విధంగా ఇంజినీరింగ్ విభాగంలో కూడా 80వ ర్యాంకు సాధించినట్లు తెలియజేశారు. టీచింగ్ లెర్నింగ్ రిసోర్సెస్, రీసెర్చ్ అండ్ ప్రొఫెషనల్ ప్రాక్టీస్, గ్రాడ్యుయేషన్ ఔట్‌కమ్స్, ఔట్‌రీచ్ అండ్ ఇంక్లూజివిటీ, పీఆర్ పర్‌సెప్షన్ కేటగిరీల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ పనితీరును కేంద్రం పరిశీలించి వంద పాయింట్ల స్కోర్ ప్రామాణికంగా ఈ ర్యాంకులు కేటాయించిందన్నారు. విజ్ఞాన్‌కు ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకు లభించడం వల్ల ప్రముఖ బహుళ జాతి కంపెనీలు వర్సిటీ విద్యార్థులకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తాయన్నారు. ర్యాంకు సాధనకు కఅషి చేసిన ఐక్యూఏసీ టీంను విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్‌చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వీసీ నాగభూషణం, సిఇఒ డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు ప్రత్యేకంగా అభినందించారు.

విజయవంతమైన జీవితానికి గురువే పునాది : వీసీ గంగాధరరావు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

గురువు ఆశీర్వాదంతోనే జీవితానికి సన్మార్గం దొరుకుతుందని, విజయవంతమైన జీవితానికి గురువే పునాది అని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గంగాధరరావు అన్నారు. నాగార్జున యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్(నూటా) ఆధ్వర్యంలో గురువారం ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు డైక్ మెన్ ఆడిటోరియంలో జరిగాయి. తొలుత వర్సిటీ అధికారులు ప్యాకల్టీ క్లబ్బులోని డాక్టర్ సర్వేపల్లి రాధాకఅష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వర్సిటీ డైక్ మెన్ ఆడిటోరియంలో జరిగిన సభలో వర్సిటీ ఉపకులపతి ఆచార్య గంగాధరరావు మాట్లాడుతూ... జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలక మన్నారు. ఉత్తమమైన వ్యక్తిని తయారు చేయడమే విద్య పరమార్థం అని తెలిపారు. సాంకేతికతను అందిపుచ్చుకునే తరానికి చెందిన విద్యార్థులను ఆకర్షించే విధంగా ఉపాధ్యాయ బోధన ఉండాలన్నారు. నిరంతర విద్యార్థిగా సాధన చేసి అత్యుత్తమంగా, చైతన్యవంతంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. తరగతి గదిలో, సమాజంలో ఉపాధ్యాయులను క్షుణ్ణంగా పరిశీలిస్తారని, ఆ అంశాన్ని దఅష్టిలో పెట్టుకొని వ్యవహరించాలని కోరారు. భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడానికి చిత్తశుద్ధితో అధ్యాపకులు తమను తాము పరిశీలించుకోవాలని సూచించారు. పవిత్రమైన వఅత్తిలో విద్యార్థులను ఉత్సాహపరిచే విధంగా, ప్రోత్సహించే విధంగా కొనసాగాలని ఆకాంక్షించారు. వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ రత్న షీలామణి మాట్లాడుతూ.. ఆధునిక కాలంలో గురువు అనే మాటకు నిలువెత్తు నిదర్శనంగా సర్వేపల్లి రాధాకఅష్ణన్ నిలుస్తారన్నారు. డాక్టర్ సర్వేపల్లి స్వయంగా అధ్యాపకుడు, విఖ్యాత దౌత్యవేత్త, పండితుడు. రెండుసార్లు భారత రాష్ట్రపతిగా సేవలందించారని గుర్తు చేశారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, వర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సురేష్ కుమార్ మాట్లాడారు. రాధాకృష్ణన్ విద్యా రంగానికి, అధ్యాపక వృత్తికే వన్నె తెచ్చారన్నారు. ఉపాధ్యాయుడుగా ఉంటూనే వివిధ సామాజిక అంశాలతో పాటు, రాష్ట్రపతిగా విదేశాలలో భారత్ గొప్పతనాన్ని చాటారన్నారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఓ ఎస్ డి ఆచార్య ఆర్ వి ఎస్ ఎస్ ఎన్ రవికుమార్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్ వీరయ్య, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య లింగరాజు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ప్రమీలారాణి, దూరవిద్య కేంద్రం సంచాలకులు ఆచార్య వి.వెంకటేశ్వర్లు, సిడిసి డీన్ ఆచార్య వి.రవికుమార్, నూటా జాయింట్ సెక్రెటరీ ఆచార్య ఎం.సుబ్బారావు, బాలికల వసతి గఅహ వార్డెన్ డాక్టర్ మాధవి, కాంట్రాక్ట్, గెస్ట్ ఫ్యాకల్టీలు తదితరులు పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు

అధ్యాపకులతో తులసి యోగీష్ చంద్ర

టిజెపిఎస్ కాలేజీలో ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక టిజెపిఎస్ కాలేజీలో గురువారం ముందుస్తుగా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కె.వి.బ్రహ్మం అధ్యక్షత వహించి మాట్లాడుతూ అజ్ఞాన అందకారంలో ఉన్న వారిలో వెలుగులు ప్రసరింపచే దివ్యతేజోమూర్తులు గురువులని, అటువంటి గురువులకు సన్మానం చేయడం చాలా గొప్ప విషయమని చెప్పారు. ముఖ్య అతిథిగా హాజరైన తులసీ సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ యోగిష్‌చంద్ర మాట్లాడుతూ మానవ జీవితం ఎటువంటి అడ్డంకులు, ఒడిదుడుకులు లేకుండా ప్రశాంతంగా ముందుకు వెళ్లాలంటే ప్రతి ఒక్కరికి మంచి గురువు ఆలోచనలు స్ఫూర్తి కావాలన్నారు. ఏ రంగంలోనైనా రాణించాలంటే గురువు ఆశీస్సులు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా తన శిష్యులు పొందిన విజయాల్లో ఆనందాన్ని చూసే వ్యక్తి గురువని, ప్రపంచానికి మార్గనిర్దేశనం చేసే శక్తి గురువులకు ఉందని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.హెచ్ కామేశ్వరశాస్త్రి, పిజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి, వైస్ ప్రిన్సిపాల్ భానుమురళిధర్, ఇంటర్ క్యాంపస్ ఇంచార్జ్ జి.సురేష్ కుమార్ అధ్యాపకులు పాల్గొన్నారు.

సర్వేపల్లి రధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అధ్యపకులు

దేశ భవిష్యత్‌కు ఉపాధ్యాయులు మార్గదర్శకులు : డాక్టర్ గంటా శ్రీనివాసులు

ప్రజాశక్తి - గుంటూరు

ఉపాధ్యాయులు దేశ భవిష్యత్‌కు మార్గదర్శకులు అని ప్రభుత్వ మహిళా కాలేజి అధ్యాపకులు డాక్టర్ గంటా శ్రీనివాసులు అన్నారు. ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో నిర్వమించిన ముందస్తు ఉపాధ్యాయ దినోత్సంలో మొదట డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ నిర్మాణానికి అవసరమైన మేధావుల్ని, శాస్త్రవేత్తలను తదితర రంగాల్లో నిపుణులను తయారు చేసే శిల్పులు ఉపాధ్యాయులని చెప్పారు. మారుతున్న విద్యా వ్యవస్థకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నారు. విద్యార్థులకు బంగారు భవిష్యత్ అందించి, ఉత్తమ పౌరులుగా నిలబెట్టే శక్తి ఉపాధ్యాయులకే ఉందని కళాశాల ప్రెసిడెంట్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీ మోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని అన్నారు. కార్యక్రమంలో సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాపూజీ విద్యాసంస్థల్లో సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక సంగడిగుంటలోని బాపూజీ విద్యా సంస్థలలో బాలల సేవా సమితి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉచిత సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి బాపూజీ విద్యాసంస్థల కార్యదర్శి కె.రామకృష్ణ ప్రభు, బాలల సేవా సమితి ఫౌండర్ చైర్మన్ కె.గోవర్ధిని పాల్గని విద్యార్థులకు సైకిళ్లు అందచేశారు. రామకృష్ణ ప్రభు మాట్లాడుతూ బాలల సేవాసమితి వారు ఉదారతతో పేద విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ, వస్త్రదానం చేయటం అభినందనీయం అన్నారు. గోవర్ధిని మాట్లాడుతూ ఆర్థిక లేమి వల్ల విద్యను కొనసాగించలేకపోతున్న విద్యార్థులకు మావంతుగా ప్రతి నెలా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి రేమండ్స్ అధినేత త్రిపురమల్లు అరుణ్‌కుమార్ పద్మావతి సహాయం అందించారు. ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు, రమాదేవి, సుభద్ర, వాణి వెంకట్, రాధిక తదితరులు పాల్గొన్నారు.